

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM



: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

12-07-2025, శనివారం



## తెలంగాణ మహిళలకు గుడ్ న్యూస్

**జూలై12, తెలంగాణలోని మహిళా** స్వయం సహాయక సంఘాలకు రేవంత్ రెడ్డి సర్కార్ భారీ శుభవార్త చెప్పింది. గతంలో నిలిచిపోయిన వడ్డీ లేని రుణాలను తాజాగా విడుదల చేసింది. మొత్తం రూ.344 కోట్లు విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మొత్తంలో రూ.300 కోట్లు గ్రామీణ ప్రాంత మహిళా సంఘాలకు కేటాయించగా, రూ.44 కోట్లు పట్టణ మహిళలకు అందజేయనున్నారు. ఈ రుణాలను జూలై 13 నుంచి 18వ తేదీ వరకు సంబంధిత సంఘాల ఖాతాల్లో జమ చేయనున్నారు. ప్రతి నియోజకవర్గంలో చెక్కుల పంపిణీ నియోజకవర్గాల వారీగా మంత్రులు, ఎమ్మెల్యేలు చెక్కుల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అలాగే, ప్రమాద బీమా, లోన్ బీమా చెక్కులు కూడా అందించనున్నట్లు అధికారులు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో వడ్డీ లేని రుణాలు పూర్తిగా తడిసి మోపెడ్ అయ్యాయి. అప్పట్లో బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.3 వేల కోట్లకు పైగా బకాయిలు పెట్టింది. వాటిని చెల్లించకపోవడంతో మహిళా సంఘాలపై ఆర్థికభారం పెరిగింది >>2



## పాకిస్థాన్ కు చుక్కలు చూపిస్తున్న బ్లఫ్

**జూలై12 పాకిస్తాన్ లోని** బలూచిస్తాన్ రాష్ట్రంలో మళ్లీ ఉద్రిక్తతలు తలెత్తుతున్నాయి. జులై 8న బలూచ్ లిబరేషన్ ఫ్రంట్ ఆపరేషన్ బామ్ ప్రారంభించి నాలుగు రోజుల్లోనే 70కి పైగా దాడులు చేసినట్లు సమాచారం. ఈ దాడులలో పదుల సంఖ్యలో పాకిస్తాన్ సైనికులు ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. భద్రతా దళాలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నాయి. బలూచిస్థాన్ ఖనిజ సంపదపై పాక్‌చైనా దోపిడీ బలూచిస్తాన్ ప్రాంతంలో నేచురల్ గ్యాస్, నూనె, ఖనిజ వనరులు విరివిగా ఉన్నాయని స్థానికులు అంటున్నారు. ఈ వనరులను పాకిస్థాన్ ప్రభుత్వం చైనా కంపెనీలకు అప్పగించి దోపిడీ చేస్తోందని ప్రజలు మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో అక్కడి ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూ ఆయుధాన్ని ఎత్తిపట్టే దిశగా బలూచ్ మిలిటెంట్లు ముందుకెళ్తున్నారు. స్వాతంత్రం కోసం పోరాటం బలూచిస్తాన్ ప్రజలు పాకిస్థాన్ నుంచి స్వాతంత్రం కోరుతున్నారు. తమ భూములు, వనరులు తమకు కావాలని, ఇక పాకిస్థాన్ పాలన నుంచి విముక్తి కావాలని బలూచ్ ఉద్యమకారులు స్పష్టంగా చెబుతున్నారు. గత కొన్నిసంవత్సరాలుగా అక్కడ వేర్పాటువాదం బలపడుతున్నప్పటికీ. తాజా ఆపరేషన్ బామ్"తో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. ఇది పాక్ ఆర్మీకి పెద్ద సవాలుగా మారింది.

# ప్రతి మండలానికి 46 మంది లైసెన్స్ డ్ సర్వేయర్లు : మంత్రి పొంగులేటి

**జూలై12, హైదరాబాద్:** రెవెన్యూ వ్యవస్థను మరింత బలోపేతంచేసి భూ సమస్య లపై సామాన్యులకు మెరుగైన సేవలందిం చడానికి వీలుగా సిఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి రెవెన్యూ గ్రామానికి జీపీవో ప్రతి మండలానికి భూ విస్తీర్ణాన్ని బట్టి4 నుంచి 6మంది వరకు లైసెన్స్డ సర్వేయర్లను నియమించబోతున్నామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల మంత్రి పొంగులేటి (శ్రీనివాసరెడ్డి) తెలిపారు. రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమీక్షలో మంత్రి మాట్లాడుతూ ఇందుకు సంబం నిర్వహిస్తామని తర్వాత 28, 29 తేదీల్లో జెఎన్టియు ఆధ్వర్యంలో ల్యాబ్ ప్రాక్టికల్ పరీక్ష నిర్వహిస్తామని, ఆగస్టు 12వ తేదీన ఫలితాలు ప్రకటిస్తామని తెలిపారు. తుది పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు 40 రోజుల పాటు అప్రెంటిస్ శిక్షణ ఉంటుందని తెలిపారు. భూభారతి చట్టంలో రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాప్ తప్పనిసరి చేసిన నేపథ్యంలో ఇందుకు అవసరమైన సర్వేయర్లను అందుబాటులోకి తీసుకురావలన్న లక్ష్యంతో లైసెన్స్ డ్ సర్వేయర్ల కోసం దరఖాస్తులను ఆహ్వానించగా 10 వేల మంది దరఖాస్తు చేసుకున్నారని ఇందులో తొలివిడతలో 7వేల మందికి 33 కేంద్రాల్లో మే 26వ తేదీనుంచి శిక్షణ అంధించి ఈనెల 27న శిక్షణ ప్రారంభించామని ఈనెల 26తో 50 రోజుల శిక్షణ పొందిన లైసెన్స్ పూర్తవుతుందని తెలిపారు. మిగిలిన 3వేల మందికి ఆగస్టు 2వ వారం నుంచి శిక్షణ ప్రారంభిస్తామని తెలిపారు. రెవెన్యూ, సర్వే విభాగానికి మధ్య అవినాభావ సంబంధం ఉందని, సర్వేవిభాగం బలోపేతంతో రెవెన్యూ వ్యవస్థలో మెరుగైన సేవలు అందించగలుగు తామని



దీనిని దృష్టిలో పెట్టుకొని సర్వేవిభాగాన్ని బలోపేతం చేస్తున్నా మన్నారు. మరోసారి అవకాశం కల్పించాలన్న రెవెన్యూ సంఘాల అభ్యర్థన మేరకు ఈనెల 27న మరోసారి వీరికి అర్హత పరీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు. ఐదు నక్షా గ్రామాల్లో రీసర్వే పూర్తి గత ప్రభుత్వం నక్షా లేని గ్రామాలను గాలికి వదిలేస్తే సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇందిరమ్మ ప్రభుత్వం దీనికి పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో రాష్ట్రంలో నక్షా లేని 413 గ్రామాలకు గాను 5 గ్రామాలలో ప్రయోగాత్మకంగా రీ సర్వేను విజయవంతంగా పూర్తి చేశామన్నారు .



## భూతాపాన్ని తగ్గించేందుకు త్రిముఖ వ్యూహం - గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

**జూలై12, హైదరాబాద్:** పెరుగుతున్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో భూ తాపాన్ని తగ్గించేందుకు త్రిముఖ వ్యూహంతో ముందుకు సాగాలని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పిలుపునిచ్చారు. బ్యూరో ఆఫ్ ఎనర్జీ, ఈఈఎస్ఎల్ సీనియర్ అధికారులు హైదరాబాద్లో శుక్రవారం గవర్నర్ను కలిసి ఇందన సామర్థ్య రంగంలో కీలక పరిణామాలపై వివరించారు. ఈసందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, గ్రీన్ హౌస్‌వాయు ఉద్గారాలను తగ్గించడానికి ప్రభుత్వాలతోపాటు ప్రజలు కూడా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అడవుల పెంపకానికి చర్యలు ఈ విధానం ఆర్థిక, పర్యావరణంతోపాటు సమాజానికి గణనీయంగా ప్రయోజనం చేకూరుస్తుందని నొక్కి చెప్పారు. వాతావరణ చర్యలపై ప్రపంచ సమాజాన్ని ఏకం చేసే దేశీయంగా, అంతర్జాతీయంగా ప్రయత్నాలకు సహకరించాలన్నారు. >>2

# నేడు 51 వేల మందికి నియామక పత్రాలు

**జూలై12 దేశవ్యాప్తంగా కేంద్ర** ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు శుభవార్త. నేడు ఉదయం 11 గంటలకు ప్రధాన మంత్రి



నరేంద్ర మోదీ 16వ రోజ్‌గార్ మేళాలో భాగంగా 51,000 మందికి వర్చువల్ విధానంలో నియామక పత్రాలు అందించనున్నారు. ఈ కార్యక్రమాన్ని దేశంలోని 47 ప్రదేశాల్లో నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. రైల్వే, తపాలా, హోంశాఖల్లో భర్తీ ఈ నియామకాల్లో రైల్వే, తపాలా, హోం శాఖలతో పాటు వివిధ కేంద్ర ప్రభుత్వ విభాగాల్లో ఉద్యోగాల భర్తీ జరుగుతోంది. దేశంలోని యూత్‌కు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ మేళాలను నిర్వహిస్తోంది. నియామక పత్రాల పంపిణీ అనంతరం ప్రధాని మోదీ అభ్యర్థులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఇప్పటివరకు 10 లక్షల ఉద్యోగాల భర్తీ ఇప్పటికే నిర్వహించిన 15 రోజ్‌గార్ మేళాల ద్వారా సుమారు 10 లక్షల మందికి పైగా ఉద్యోగ నియామక పత్రాలు అందించబడ్డాయి. ఈ మేళాల ద్వారా యువతకు ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు పెరిగినట్టు కేంద్రం పేర్కొంటోంది. తక్కువ సమయంలో నియామక ప్రక్రియ పూర్తవుతుండటంతో అభ్యర్థుల్లో ఉత్సాహం నెలకొంది.

## అహ్మదాబాద్ ఫ్లైట్ క్రాష్ కు కారణం ఏంటంటే?

**జూలై12,న అహ్మదాబాద్‌లో** జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై విమాన ప్రమాదాల దర్యాప్తు సంస్థ ప్రాథమిక నివేదికను విడుదల చేసింది. ఈ ఘటనకు సంబంధించిన విచారణలో విమానానికి ఇంధన సరఫరా నిలిచిపోవడమే ప్రధాన కారణమని పేర్కొంది. రన్‌వే మీద ల్యాండ్ అవుతున్న సమయంలో ఇంజిన్లకు ఫ్యూయల్ సరఫరా ఆగిపోవడంతో విమానం నియంత్రణ కోల్పోయినట్లు స్పష్టం చేసింది. పైలట్ల మధ్య సంభాషనలో కీలక సమాచారం కాక్‌పిట్ వాయిస్ రికార్డర్ ద్వారా వచ్చిన వివరాల్లో ఒక పైలట్ మరో పైలట్‌ను ఎందుకు కటాఫ్ చేశావ్?" అని ప్రశ్నించగా, నాకేమీ తెలీదు, నేను అలా చేయలేదు" అని సమాధానం ఇచ్చినట్లు సమాచారం. ఈ సంభాషన ప్రకారం ప్రమాదం అనుకోకుండా జరిగిందని భావిసున్నారు. పైలట్ల అనుభవంపై ఇంకా పరిశీలన కొనసాగుతుందని తెలిపింది ఇంజిన్లను భద్రపరిచిన అధికారులు ప్రమాదం



అనంతరం విమానం ఇంజిన్లను అహ్మదాబాద్ విమానాశ్రయంలో భద్రపరిచినట్లు అధికారులు తెలిపారు. పూర్తిస్థాయి ఫోరెన్సిక్ విశ్లేషణ అనంతరం తుది నివేదిక విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. ఇదే సమయంలో విమానాశ్రయ భద్రతా ప్రమాణాలపై కూడా పునర్విమర్శ జరుగుతోంది. ఈఘటనపై ప్రయాణికులలో భయాందోళనలు నెలకొన్నాయి. కాగా, ఎయిర్ ఇండియా తరఫున ప్రయాణికులంతా సురక్షితంగా ఉన్నారని స్పష్టత ఇచ్చారు.

# రెవెన్యూ మాన్యువల్ సిద్ధం చేసిన ప్రభుత్వం

**జూలై12 విజయవాడ :** భూపరిపాలన, ప్రభుత్వ ఆదేశాలపై చట్టాలు పౌరులకు అవగాహన కల్పించేందుకు ఏపీ ప్రభుత్వం సిద్ధమైంది. బ్రిటిష్ హయాం నుంచి ఇటీవల వరకు ప్రభుత్వ పరంగా వెలువడిన ఆదేశాలతో మాన్యువల్ ను 14 వాల్యూమ్స్ ను రెవెన్యూ శాఖ తయారుచేసింది. 3706 పేజీలతో తయారైన ఈ పుస్తకాలను సీపీఎల్ల వెబ్సైట్లో ఉంచబోతున్నారు. భూములకు సంబంధించి రాష్ట్రంలో 200 కు పైగా చట్టాలు ఉన్నాయి. వీటి గురించి రెవెన్యూ ఉద్యోగులకే పూర్తిస్థాయిలో అవగాహన లేదు. ఏ సమస్యకు ఏ చట్టం వర్తిస్తుందో అధికారుల్లో కొందరికీ తెలియదు. దీంతో క్షేత్రస్థాయిలో కొత్త సమస్యలు వస్తున్నాయి. కోర్టుల్లో జరిగే విచారణ సమయంలో ఈ వివరాలు అందుబాటులో లేక బాధితులతోపాటు అధకారులూ అవస్థలు పడుతున్నారు. కార్యకలాపాలే తరచూ ఇక సామాన్యుల పరిస్థితి మరీ దారుణం. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు భూ చట్టాలు, ఉత్తర్వులు, నియామాలను 14 పుస్తకాల రూపంలో సీసీఎల్ సిద్ధం చేసింది. భూ కేటాయింపులు పేదలకు ఎసైన్డ్, ఇంటిస్థలాల పంపిణీ రికార్డ్స్ ఆఫ్ రైట్స్, భూముల పరిరక్షణ, ఆక్రమణల నిరోధం, ఇనాం చుక్కల భూముల, ఇతర వ్యవహారాల గురించి ఈ మాన్యువల్ సిద్దమైంది. సీసీఎల్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కమిటీ గత




జనవరి నుంచి పనిచేయడం ఆరంభించింది. 200 కు పైగా చట్టాలు ఉన్నా 50 చట్టాల కార్యకలాపాలే తరచూ జరుగుతుంటాయి. ఇందుకు అనుగుణంగా వాటి వివరాలను సిద్ధం చేశారు. ఆంధ్రప్రదేశ్ డాటెడ్ ల్యాండ్స్ యాక్ట్ 2017 వచ్చినప్పటి నుంచి హైకోర్టు నుంచి వెలువడిన ఆదేశాల వరకు 53 పేజీల్లో వివరించారు.

## హిందూమతంపై భక్తి, చిత్తశుద్ధి ఉన్న వారికే ఉద్యోగాలు కల్పించాలి

**జూలై12, తిరుమల :** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో హిందూ సనాతన ధర్మంపై విశ్వాసం లేని, అన్యమత ఉద్యోగులను తక్షణం తొలగించాలని కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. టిటిడి పాలకమండలి వెంటనే వారందరినీ బయటకు సాగనంపాలని డిమాండ్ చేశారు. ఇటీవల ఉద్యోగిని తొలగించడంపై స్పందించిన ఆయన ఒకరిని తొలగిస్తే సరిపోదని, అన్యమత ఉద్యోగులందరినీ గుర్తించి వెంటనే తొలగించాలని టిటిడికి అల్టిమేటమ్ ఇచ్చారు. టిటిడిలో ఉన్న అన్యమతస్థులపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. హిందువులు అందరిదీ శ్రీవారి సేవలో నిజమైన భక్తి, నిబద్ధతతో పనిచేసే వారికి అవకాశం కల్పించాలని సూచించారు. అన్ని మతాల వారిని ఆదరించడానికి టిటిడి సత్రం కాదని కేంద్రమంత్రి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. టిటిడి ఏ ఒక్కరి ఆస్తి కాదని, హిందువులు అందరిదీ అని అన్నారు. సనాతన ధర్మంకోసం అందరూ ఐక్యంగా ఉండాలని ఆయన సూచించారు. తెలుగురాష్ట్రాల్లో ధూపదీప నైవేద్యాలకు నోచుకోని ఆలయాలతోబాటు పురాతన ఆలయాలను టిటిడి అభివృద్ధిచేయాలని ఆయన కోరారు. కేంద్రమంత్రి హోదాలో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఇల్లెందు రామాలయం, కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం, వేములవాడ ఆలయాల అభివృద్ధికి టిటిడి సహకారం అందించాలని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. కేంద్రమంత్రి హోదాలో పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం ఉదయం ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని



ఆశీస్సులందుకున్నారు. పుట్టినరోజున శ్రీవారి దర్శనంతో మనసు సంతోషం వ్యక్తం చేశారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. కేంద్రమంత్రి వెంట టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాష్రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, డిప్యూటీ ఇఒ భాస్కర్ ఉన్నారు. బండి సంజయ్ (భారతీయ జనతా యువమోర్చా) ద్వారా రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. ఆయన 2019లో జరిగిన లోకసభ ఎన్నికల్లో కరీంనగర్ నుండి గెలిచి ఎంపీగా పార్లమెంటులోకి అడుగుపెట్టారు.

# రాష్ట్రంలో మరో 18 దత్తత కేంద్రాలు మంత్రి సీతక్క

**జూలై12 హైదరాబాద్:** ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మరో 18 ప్రత్యేక దత్తత కేంద్రాలు (ఎస్ఏఎస్), 2 బాలల సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన ప్రతి పాదనలు పూర్తి కాగా, మహిళా



శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఆ ఫైల్పై శుక్రవారం నాడు సంతకం చేశారు. సీఎం ఆమోదం లభించిన వెంటనే ఈ కేంద్రాల ఏర్పాటుకు అధికారిక ప్రక్రియ ప్రారంభమవుతుంది. తెలంగాణలో శిశు సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. అనాథలు లేదా తల్లిదండ్రులు వదిలి వేసిన పిల్లలను దత్తత కేంద్రాల్లో సంరక్షిస్తూ, వారికి అన్ని అవసరాలను అందించడంతో పాటు, నిబంధనల ప్రకారం దత్తత ఇచ్చే ప్రక్రియను చేపడుతోంది. 18 కొత్త కేంద్రాల ఏర్పాటు ప్రస్తుతం రాష్ట్రంలో 15 జిల్లాల్లో 17 దత్తత కేంద్రాలు ఉన్నాయి. వీటికి అదనంగా 18 కొత్త కేంద్రాల ఏర్పాటుతో మొత్తం దత్తత కేంద్రాల సంఖ్య 35కి చేరనుంది. పిల్లల అక్రమ విక్రయాలు, అనధికార దత్తతలపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోంది. దీనికి కొనసాగింపుగా దత్తత కేంద్రాలు, బాలల సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ ప్రణాళికల అమలుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఆమోదం తెలిపింది. కొత్తగా ఏర్పాటయ్యే కేంద్రాల నిర్వహణ, పిల్లల బాగోగుల కోసం ఏటా రూ.5.44 కోట్లు ఖర్చు అవుతాని తెలంగాణ ప్రభుత్వం అంచనాలు సిద్ధం చేసింది. అందులో 60 శాతం (రూ. 3.26 కోట్లు) కేంద్ర ప్రభుత్వం, మిగిలిన 40 శాతం (రూ.2.17 కోట్లు) రాష్ట్ర ప్రభుత్వం భరించనుంది. ఈ కేంద్రాల్లో సేవలందించేందుకు 228 మంది సిబ్బందిని అవుట్సోర్సింగ్ విధానంలో నియమించనున్నారు. ముఖ్యమంత్రి సంతకం అనంతరం ఈ ప్రాజెక్టు అమలు ప్రారంభమవుతుంది. ఈ నిర్ణయం రాష్ట్రంలోని నిరాశ్రయ పిల్లల భద్రతకు, దత్తత ప్రక్రియ పారదర్శకతకు మరింత బలాన్ని చేకూర్చనుంది. ఈ కేంద్రాల ఏర్పాటు ద్వారా న్యాయబద్ధమైన దత్తత ప్రక్రియకు అవకాశం కలుగుతుంది. దత్తత తీసుకునే దంపతులకు నిబంధనలు, మార్గదర్శకాలు, మానసిక సదుపాయాలు వంటి అంశాలపై అవగాహన కల్పించడం ద్వారా తల్లిదండ్రులందరికీ సరైన మార్గనిర్దేశనం చేయవచ్చు. మొత్తానికి, మంత్రి సీతక్క ప్రకటించిన ఈ 18 కొత్త దత్తత కేంద్రాల పథకం ద్వారా తెలంగాణలో అనాధ పిల్లల సంరక్షణ, దత్తత ప్రక్రియ మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా ముందుకు సాగనుంది. ఇది రాష్ట్రంలోని బాలల అభివృద్ధికి ఒక పెద్ద ముందడుగు. అందుకే ఈ కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం పెద్దపీట వేసింది" అని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉంది: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**జూలై12, తిరుమలగిరి (నల్గొండ) :** కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని మంత్రులు ఉత్తమ్ కుమార్రెడ్డి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. ఈనెల 14న జరిగే సీఎం సభను విజయవంతం చేయాలని కోరారు. ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి తుంగతుర్తి నియోజక వర్గంలోని తిరుమలగిరిలో రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఈనెల 14 న సి ఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందజేయడానికి సభ పెట్టడం ఇదొక చారిత్రాత్మక కార్యక్రమం అని పౌరసరఫరాల, నీటిపారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని, మంత్రి వర్గం లో అన్ని వర్గాలకు అవకాశం కాంగ్రెస్ పార్టీ కల్పించ్నిని అందులో భాగంగానే అడ్లూరి లక్ష్మణ్ కు మంత్రి పదవి ఇచ్చిందని చెప్పారు. ఎన్నికలకు 42 శాతం రిజర్వేషన్ తోనే ముందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ అన్ని సంక్షేమ నిధులు లక్ష్మణ్ వద్దనే ఉన్నాయని చెప్పారు. ఆయన ఇప్పుడు మన ఉమ్మడి నల్లగొండ జిల్లాకు



మంత్రిగా వ్యవ హరిస్తున్నారని ఆయన తెలిపారు. మన ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి యువజన నాయకులుగా పార్లమెంటులో సమస్యల పైన పోరాడుతున్నారని చెప్పారు. ఎమ్మెల్యే మందుల సామేలు గురించి నాకంటే మీకే బాగా తెలుసని తెలంగాణ ఉద్యమంలో పాల్గొని తన జీవితాన్ని ప్రజలకోసమే పనిచేస్తున్నారని చెప్పారు. శంకర్ నాయక్ ను ఎమ్మెల్సీ చేయమని ఎవరు అడగలేదు కాంగ్రెస్ పార్టీ చేస్నిదన్నారు. తుంగతుర్తి >>2

## గ్రేటర్లో ఇళ్ల నిర్మాణదారులకు తీపికబురు



**జూలై12, హైదరాబాద్:** గ్రేటర్ హైదరాబాద్‌లో ఇసుక కొరత తీర్చడానికి తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ (టిఎస్ఎం డిసి) కొత్తగా నాలుగు ఇసుక బజార్లను ప్రారంభించింది. సన్న ఇసుక టన్ను రూ.1800, దొడ్డు ఇసుక రూ.1600 చొప్పున విక్రయిస్తున్నారు. రంగారెడ్డి జిల్లాలోని వట్టినాగులపల్లి, అబ్దుల్లాపూర్ మెట్, ఆదిభట్ల, మేడ్చల్ జిల్లాలోని భౌరంపేటలో ఇవి అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం కృష్ణా, గోదావరి నదుల రీచ్ల నుంచి ఇసుక వస్తుండగా వర్షాకాల కొరతను ఈ బజార్లు >>2

# పర్యావరణహిత నిర్మాణాలే పరిష్కారం మంత్రి శ్రీధర్ బాబు



**జూలై12, హైదరాబాద్:** ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న వాతావరణ మార్పులు, పట్టణీకరణ, కాలుష్యం, కర్బన ఉద్గారాల పెరుగుదల తదితర ఎన్నో సమస్యలకు పర్యావరణహిత నిర్మాణాలు పరిష్కారం చూపుతాయని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆదిశగా రాష్ట్రప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తుందని, ఈప్రయాణంలో భాగస్వామ్యం కావాలని సివిల్ ఇంజనీర్లను కోరారు. మూడున్నరేళ్లలో 5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను అర్హులకు పంపిణీ చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. నిర్మాణ రంగం 11.97 శాతం వృద్ధి రేటుఅసోసియేషన్ ఆఫ్ కన్సల్టింగ్ సివిల్ ఇంజనీర్స్ (హైదరాబాద్) సెంటర్ ఆధ్వర్యంలో రాయదుర్గంలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో నెక్స్ట్ జెన్ హైరైస్ బిల్డింగ్స్ (అడ్వాన్స్ మెంట్స్ ఇన్ కాంపోజిట్ స్టీల్ స్ట్రక్చర్స్) అనే అంశంపై నిర్వహించిన రెండ్రోజుల జాతీయ సదస్సు ను ఆయనశుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. 202425 ఆర్థిక సంవత్సరంలో నిర్మాణ రంగం 11.97 శాతం వృద్ధి రేటును నమోదు చేసి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు 80,000 కోట్లకు పైగా ఆదాయాన్ని సమకూర్చింది. రాష్ట్ర సేవల స్థూల విలువ జోడింపులో ఇది 24.9 శాతం. ఈ గణాంకాలు తెలంగాణ నిర్మాణ రంగ ప్రగతికి నిదర్శనం అని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. ఇటీవల కాలంలో దేశంలోని అన్ని మెట్రో నగరాల్లో హైరైస్ భవన నిర్మాణాల సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. హైదరాబాద్లో 100 మీటర్ల కంటే ఎక్కువ ఎత్తున్న భవనాల సంఖ్య 200 కంటే ఎక్కువగా ఉంది. మరో 250 భవనాల నిర్మాణం వివిధ దశల్లో ఉంది. కాంపోజిట్ స్టీల్ స్ట్రక్చర్స్ కు ప్రాముఖ్యత ఇలాంటి తరుణంలోనే మనం పర్యావరణహితంగా అడుగులు వేయాల్సిన బాధ్యత మనపై ఉంది. ఈ తరహా భారీ భవనాల నిర్మాణంలో రీన్ఫోర్స్డ్ సిమెంట్ కాంక్రీట్ (ఆర్సిసి) నిర్మాణాలకు బదులుగా కాంపోజిట్ స్టీల్ స్ట్రక్చర్స్ కు ప్రాముఖ్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది. అని అభిప్రాయపడ్డారు. కంపోజిట్ స్టీల్ స్ట్రక్చర్స్ వినియోగం వల్ల భవనం పూర్తయ్యేందుకు పట్టే సమయం 40 శాతం, భారం 30 శాతం తగ్గుతుంది. భూకంపాలను సమర్థవంతంగా తట్టుకోగలవు. నిర్మాణ సమయంలో వెలువడే కాలుష్యం తగ్గుతుంది. మరీ ముఖ్యంగా పునర్వి నియోగం వల్ల సర్క్యులర్ ఎకానమీ వృద్ధి చెందుతుంది అని చెప్పారు. తెలంగాణాలో ఆవిష్కరణలు కేవలం మాటలకే పరిమితం కావడం లేదు. ఆచరణలోనూ చూపిస్తున్నాము. భావితరాల కోసం కాంపోజిట్ స్టీల్ స్ట్రక్చర్స్ నిర్మాణాలను ప్రత్యేకంగా ప్రోత్సహిస్తున్నాం అన్నారు. ఇందుకు నగరవాసులకు అందు బాటులోకి తెచ్చిన స్టీల్ వంతెనలు గొప్ప ఉదా హరణ. నిర్మాణ రంగంలో ఏఐ లాంటి ఎమర్జింగ్ టెక్నాలజీస్ వినియోగం, బిల్డ్ నౌ పోర్టల్ ద్వారా నిర్మాణ అనుమ తుల్లో వేగం, జవాబుదారీతనం, విశ్వాసాన్ని పెంపొందించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాం అని పేర్కొన్నారు. కాంపోజిట్ స్టీల్ హైరైజ్ డిజైన్పై జాతీయస్థాయిలో ఒకే రకమైన మార్గదర్శకాలు(కోడ్) తెచ్చేలా కేంద్రం, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్) (బిఐఎస్)తో కలిసి పని చేస్తామన్నారు. సాంప్రదాయబద్ధంగా కాకుండా ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా వినూత్నంగా ఆలోచించాలని, కొత్త ఆలోచనలను ప్రోత్సహించేందుకు మా ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని యువ సివిల్ ఇంజనీర్లకు సూచించారు. స్మార్ట్ నగరాలు, స్థిరమైన గృహనిర్మాణం. సుస్థిర మౌలిక సదుపాయాల కల్పన ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఆఫ్ కన్సల్టింగ్ సివిల్ ఇంజనీర్స్ ప్రతినిధులు ఎస్ జిఎస్ మూర్తి, మహేందర్ రెడ్డి, శేషాద్రి, కాశీరాం, నర్మద, రమేష్, భీం రావు తదితరులు పాల్గొన్నారు .

## కారాగారంలో మూడేళ్లుగా నిర్బంధం.తప్పుపట్టిన హైకోర్టు




**జూలై12, విజయవాడ :** తమ ఆదేశాల మేరకు నడుచుకోలేదనే కారణంతో ఓ వ్యక్తిని గుంటూరు జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్ (డీసీడీఆర్సీ) జ్యుడీషియల్ రిమాండ్కు పంపి మూడేళ్ళుగా కారాగారంలో నిర్బంధించడాన్ని హైకోర్టు తప్పుబట్టింది. ఇలా చేయడం రాజ్యాంగం కల్పించిన వ్యక్తిగత స్వేచ్ఛను హరించడమేనంది. జైలు శిక్ష విధించే అధికారాన్ని డీసీడీఆర్సీ నిరక్ష్యంగా వినియోగించడానికి వీల్లేదని స్పష్టం చేసింది. పెనాల్టీ పిటిషన్ల విచారణ సందర్భంగా తమ ముందు హాజరుకాలేదనే కారణంతో స్థిరాస్థి సంస్థ విజయసారథి హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ (వీఎస్హెచ్పీఎల్) ఎండీ అల్లాభక్షును జ్యుడీషియల్ రిమాండ్కు పంపారని, ఆయనను వెంటనే విడుదల చేయాలని గుంటూరు జిల్లా కారాగార సూపరింటెండెంట్ను ఆదేశించింది. అప్పగించకపోవడంతో హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఆర్. రఘునందన రావు, జస్టిస్ జె. సుమతితో కూడిన ధర్మాసనం ఇటీవల ఈ మేరకు తీర్పు ఇచ్చింది. గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం వంకాయలపాడులో వీఎస్హెచ్పీఎల్ ఎండీ అల్లాభక్షు పలువురితో ప్లాట్ల విక్రయానికి ఒప్పందం చేసుకున్నారు. వాటిని అప్పగించకపోవడంతో కొనుగోలు దారులు 2019లో గుంటూరు డీసీడీఆర్సీని ఆశ్రయించారు. కొనుగోలుదారులకు నాలుగు వారాల్లో 12 వడ్డీతో సొమ్ము చెల్లించాలని అల్లాబక్షును కమిషన్ ఆదేశించింది. ఆయన అలా చేయలేదని కొనుగోలుదారులు 2022లో పెనాల్టీ పిటిషన్లు దాఖలు చేశారు.



## నర్సింగ్, జీఎన్ఎం చదివిన ఎస్సీ యువతకు గుడ్ న్యూస్ తెలిపిన మంత్రి డోలా

**జూలై12, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం** నర్సింగ్, జీఎన్ఎం చదివిన ఎస్సీ యువతకు శుభవార్త చెప్పింది. రాష్ట్రంలో నిరుద్యోగంగా ఉన్న ఎస్సీ విద్యావంతుల కోసం ప్రత్యేక చర్యలు చేపట్టినట్టు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిడాక్టర్డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి తెలిపారు. నర్సింగ్, జీఎన్ఎం పూర్తి చేసిన యువతకు జర్మన్ భాషలో ఉచిత శిక్షణను అందించి, విదేశాల్లో ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్టు వెల్లడించారు. ఉచిత శిక్షణతో జర్మనీలో ఉద్యోగ అవకాశాలు రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈశిక్షణ కార్యక్రమాన్ని అమలుచేయనున్నారు. మొదటి విడతలో>>4

## భూతాపాన్ని తగ్గించేందుకు త్రిముఖ వ్యూహం - గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

>> ఇందులో భాగంగా పలు కీలక రంగాలలో సమన్వయంతో కూడిన ప్రయత్నాల అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. అన్ని విభాగాల ప్రత్యక్ష ప్రమేయం పునరుత్పాదక విద్యుత్న ప్రోత్సహించడం, ఇంధన సామర్థ్య చర్యలను వేగవంతం చేయడంలో విద్యుత్, రవాణా, భవనాలు, గ్రామీణ మరియు పట్టణాభివృద్ధి, పరిశ్రమలు మరియు చిన్న మరియు మధ్య తరహా సంస్థలు సహా అన్ని సంబంధిత విభాగాల ప్రమేయం అవసరమని పేర్కొన్నారు. వాతావరణ మార్పు ప్రభావాలను తగ్గించడంలో ఇంధన సామర్థం మాత్రమే 40 శాతం కంటే ఎక్కువ దోహదపడుతుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ రంగంలో ప్రపంచ ఉత్తమ పద్ధతులతోపాటు క్లీన్ టెక్నాలజీలను అమలు చేయడంలో పూర్తిస్థాయి మద్దతు ఇచ్చినందుకు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ, బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ (బీఈఈ), ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ (ఈఈఎస్ ఎల్), పర్యావరణ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖల సమిష్టి ప్రయత్నాలు చేస్తున్నాయని సోలార్ ఎనర్జీని వినియోగించడంలో మహిళలను భాగస్వామ్యం చేయడానికి ప్రస్తావించారు .

## తెలంగాణ మహిళలకు గుడ్ న్యూస్

>> కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పరిష్కారానికి చర్యలు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత వడ్డీ లేని రుణాల చెల్లింపుపై చర్యలు ప్రారంభించారు. మహిళా సంఘాలను పునరుజ్జీవింపజేసేందుకు తొలి ఘట్టంగా ఈ నిధులను విడుదల చేశారు. ఈ నిర్ణయం ద్వారా లక్షలాది మహిళలకు ఆర్థికంగా ఊరట లభించనుంది. స్వయం ఉపాధి అవకాశాలను విస్తరించేందుకు ఇది పెద్ద దిక్సూచి కావొచ్చని నిపుణులు చెబుతున్నారు. మహిళా సంఘాల అభివృద్ధికి ఈ చర్య పెద్ద భరోసా కానుంది.

## కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉంది

>> నియోజకవర్గంలోని తాటిపాముల గ్రామంలో పుట్టి పెరిగిన, నేను ప్రజాప్రతినిధిగా కోదాడ హుజూర్నగర్ లోని ఉట్నున్నానని, తుంగతుర్తిలో రెండు గ్రూపులు ఉన్నాయని నేను వచ్చి మరో గ్రూపు కట్టడం బాగుండదని రావడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, ఇంత అభివృద్ధి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఏనాడు జరగలేదని, బిఆర్ఎస్ పార్టీ ఉన్న పదేళ్లలో ఏనాడు జరగలేదని, ఈనాడు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఆయన చెప్పారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఎన్నికలల్లో 42 శాతం చేయాలని ఇచ్చిన మాట నిలబెట్టుకొని క్యాబినెట్లో తీర్మానం చేసి లోకల్ బాడీ ఎలక్షన్స్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ తో ఎలక్షన్స్ జరుగుతాయని చెప్పారు. బీసీల కులగనన స్వాతంత్రం తరువాత ఇప్పుడు జరిగిందని, బీసీ కులగనన రాష్టలో మొదటిసారి బీసీ కుల గణన చేయడమే కాకుండా, బీసీలకు వెనుకబడిన తరగతులకు 42!! రిజర్వేషన్ ఏర్పాటు చేసే చట్టం తీసుకొచ్చి క్యాబినెట్ లో తీర్మానం చేశామని, దానికి నేనే చైర్మన్ గా ఉండి ఆర్డినెన్స్ చేశామని, ఆయన చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలకు 42 శాతం రిజర్వేషన్ తోనే ముందుకు వెళ్తమన్నారు. బీసీల కులగల 100 సంవత్సరాల తర్వాత చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం గాని ఆయన చెప్పారు 1,4, 0000 ఎనిమినేటర్లతో కులగనన చేయించామని ఆయన అన్నారు గతంలో బ్రిటిష్ వాళ్ళు చేసిన కులగలనే తప్ప మిగతా వాళ్ళు ఎవరూ చేయలేదని తమ ప్రభుత్వమే ఈ కులగలను చేసిందని చెప్పారు మందితోఎస్సీ కేటగిరి కొన్ని దశాబ్దాల పాటు వర్గీకరణ చేయలేదని, తానే చైర్మన్ గా ఉండి క్యాబినెట్ ద్వారా ఎస్సీ వర్గీకరణ జరిగిందని చెప్పారు. సన్న బియ్యం కార్యక్రమం హుజూర్నగర్ లో మొదలుపెట్టి రేషన్ కార్డులు ఇచ్చే కార్యక్రమం తుంగతుర్తి నుండి మొదలు పెడుతున్నామని తెలిపారు. తాను సుదీర్ఘకాలం రాజకీయాల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ లో మంత్రిగా ఉన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ గా ఉన్న, ఈసారి మంత్రిగా ఉన్న నాకు ఎక్కువ సంతోషం సంతృప్తి ఇచ్చిన విషయం జనానికి అందరికీ సన్నబియ్యం ఇవ్వడం అర్హులైన వాళ్లందరికీ కూడా రేషన్ కార్డులు ఇవ్వడం ఇంతకంటే గొప్ప కార్యక్రమం ఏముంటుందని చెప్పారు.

## గ్రేటర్లో ఇళ్ల నిర్మాణదారులకు తీపికబురు

>> తీరుస్తాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో నిర్మాణాలు చేపట్టే వారికి నిజంగా ఇది శుభవార్తే. ఇసుక కొరతను తీర్చడానికి తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ కీలక చర్యలు చేపట్టింది. భారీ నిర్మాణదారులకు, వ్యక్తిగత విని యోగదారులకు ఇసుకను సులభంగా అందు బాటులోకి తెచ్చేందుకు నాలుగు కొత్త ఇసుక బజార్లను ఏర్పాటు చేసింది. నిర్మాణ రంగంలో ఎదురవుతున్న ఇసుక కొరత సమస్యకు ఒక పరిష్కారంగా మారనుందని అధికారులు తెలిపారు. ఈ నూతన ఇసుక బజార్లలో సన్న ఇసుకను టన్ను రూ.1800కు, దొడ్డు ఇసుకను రూ. 1600కు విక్రయిస్తున్నట్లు ప్రకటించింది. ప్రస్తుతం ఈ ఇసుక బజార్లు రంగారెడ్డి జిల్లాలోని వట్టి నాగులపల్లి, అబ్దుల్లా పూర్మెట్, ఆదిభట్ల, మేడ్చల్ జిల్లాలోని బౌరంపేటలో అందుబాటులో ఉన్నాయి. ఈ అన్ని ఇసుక బజార్లలో నాణ్యమైన నదీ ఇసుక సరిపడా నిల్వ ఉందని, వ్యక్తిగత వినియోగదారులు, కాంట్రాక్టర్లు, నిర్మాణ సంస్థల అవసరాలను తీర్చగలిగేలా పూర్తి స్థాయిలో కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇటీవలి కాలంలో హైద రాబాద్ నగరంలో పరిసర ప్రాంతాల్లో ఇసుక కొరత నిర్మాణ రంగంలో పెద్ద సమస్యగా మారింది. ఇసుక సరఫరాలో జాప్యం, అధిక ధరలు, అక్రమ రవాణా వంటి సమస్యల వల్ల నిర్మాణ ప్రాజెక్టులు ఆలస్యం అవుతున్నాయి. దీనివల్ల నిర్మాణ వ్యయం పెరిగి, వినియోగ ఇదారులపై భారం పడుతోంది. నగరానికి ఇసుక ప్రధానంగా కృష్ణా, గోదావరి నదుల రీచ్ల నుంచి వస్తుంది. వర్షాకాలంలో నదీ రీచ్లలో తవ్వకాలు నిలిచిపోవడం కూడా కొరతకు ఒక కారణం. ఈ నేపథ్యంలో ఇసుక బజార్ల ఏర్పాటు నిర్మాణ రంగానికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుం దని అధికారులు భావిస్తున్నారు. వినియోగ దారులు టిఎస్ఎండిసి సాండ్ సేల్ మేనేజ్మెంట్ అండ్ మానిటరింగ్ సిస్టమ్ పోర్టల్ ద్వారా ఆన్లైన్లో ఇసుకను బుక్ చేసుకోవచ్చు. మరింత సమాచారం లేదా సందేహాల నివృత్తి కోసం విని యోగదారులు టిఎస్ఎండిసి, హెల్ప్ లైన్ నంబర్ 155242ను సంప్రదిం చవచ్చు.. గ్రేటర్ హైదరాబాద్ పరిసర ప్రాంతాల ప్రజలు, నిర్మాణదారులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ విజప్తి చేసింది. ఇది ఇసుక లభ్యతను మెరుగుపరచి, నిర్మాణ రంగానికి ఊతమిస్తుందని అధికారులు ఆశిస్తున్నారు .

# ల్యాబ్ టెక్నీషియన్లు నలుగురు సస్పెన్షన్

**జూలై12, కాకినాడ:** కాకినాడ జిల్లా రంగరాయ వైద్య కళాశాల పారామెడికల్ విద్యార్థినులపై లైంగిక వేధింపుల సంఘటనలో నలుగురు ల్యాబ్ టెక్నీషియన్లు ను విధుల నుండి సస్పెండ్ చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేసామని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి తెలిపారు. శుక్రవారం మద్యాహ్నం కలెక్టరేట్ వివేకానంద హాలులో జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ జి. బిందుమాధవ్ సంయుక్తంగా నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రంగరాయ వైద్య కళాశాలలో పారామెడికల్ విద్యార్థినుల నుండి లైంగిక వేదింపులు అంశంపై అందిన ఫిర్యాదుపై తీసుకున్న చర్యలు, అటువంటి సంఘటనలు విద్యాసంస్థలు, మహిళలు పనిచేసే ప్రదేశాలలో పునరావృతం కాకుండా చేపట్టిన చర్యలను గురించి వివరించారు. ఇంటర్నల్ కంప్లయింట్స్ కమిటీఈ నెల 9వ తేదీన రంగరాయ వైద్య కళాశాలలో బిఎస్సీ మెడికల్ లాబొరేటరీ టెక్నాలజీ కోర్సు చదువుతున్న 60 మంది విద్యార్థులు కళాశాలలో లాబ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న వి.కళ్యాణ చక్రవర్తి తమ పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ, లైంగిక వేదింపులకు పాల్పడుతున్నాడని ఈ మెయిల్ ద్వారా కళాశాల ప్రిన్సిపాల్ కు ఫిర్యాదు చేసారన్నారు. దీనిపై ఆర్ఎంసి ప్రిన్సిపాల్ వెంటనే స్పందించి ఈ ఫిర్యాదును లైంగిక వేధింపుల నిరోధానికి కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్నల్ కంప్లయింట్స్ కమిటీ విచారణకు అప్పగించారని, ఈ కమిటీ 9,10 తేదీలలో బిఎస్సీ ఎంఎల్టీ కోర్స్ చదువుతున్న 60 మంది విద్యార్థులు, నిందిత ఉద్యోగుల లను విచారించి, అందరి వాంగ్మూలాలు, రుజువులను నమోదు చేసిందన్నారు. ఆరోపణలు విచారణ సందర్భంగా 55మంది విద్యార్థినులు, నిందితుడు కళ్యాణ చక్రవర్తితో పాటు, మరో ముగ్గురు లాబ్ టెక్నీషియన్లు ఎస్. గోపాలకృష్ణ, బి. జిమ్మిరాజు, జివిఎస్ ప్రసాదరావులు కూడా తమపై లైంగిక వేధింపులకు, అనుచిత ప్రవర్తనకు పాల్పడ్డారని తెలిపారన్నారు. కమిటీ విచారణలో ఫిర్యాదులోని ఆరోపణలు నిజమని 55మంది విద్యార్థినులు తెలియజేసారని, రుజువుల పరిశీలనలో కూడా లైంగిక వేదింపులు, అశ్లీల మెస్సేజులు, అనుచిత ప్రవర్తన జరిగినట్లు నిర్ధారణ అయిందని తెలిపారు. కమిటీ నివేదిక ఆధారంగా నలుగురు నిందిత ఉద్యోగులను రంగరాయ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ సస్పెండ్ చేసి, వారిపై స్థానిక వన్ టౌన్, టూ టౌన్ పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేయగా, శుక్రవారం మద్యాహ్నం వారందరినీ అరెస్ట్ చేయడంజరిగిందని, వీరిపై చట్టపరమైన చర్యలుచేపట్టడం జరుగుతుందన్నారు. మరింత బలోపేతం ఈ సంఘటనలో తమపై జరుగుతున్న లైంగిక వేదింపులపై ధైర్యం ముందుకు వచ్చి ఫిర్యాదు చేసిన విద్యార్థినులను, ఫిర్యాదుపై తక్షణ విచారణ నిర్వహించి వారిలో వ్యవస్థ పట్ల విశ్వాసాన్ని నింపిన ఆర్ఎంసి ప్రిన్సిపాల్, ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీలను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఆర్ఎంసి సంఘటన లో విద్యార్థినులు, పనిచేసే మహిళలపై లైంగిక అకృత్యాలను




నిరోధించేందుకు జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళశాలలు, కార్యాలయలలో మహిళల రక్షణకు ఏర్పాటైన అంతర్గత కమిటీలను మరింత బలోపేతం చేసి చైతన్య పరుస్తామని తెలిపారు. విద్యార్థినులు, పనిచేసే మహిళలకు లైగింక వేదింపులు ఎదురైతే నిర్భయంగా ఈ కమిటీలకు గాని, తనకు గానీ తెలియజేయాలని, ఫిర్యాదుదారుల పేర్లు గోప్యంగా ఉంచి, నేరాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. సంబంధిత సెక్షన్ల ప్రకారం వారిపై చర్యలు జిల్లా ఎస్పీ బిందుమాధవ్ మాట్లాడుతూ ఆర్ఎంసీ సంఘటనలో పోలీస్ స్టేషన్లలో శుక్రవారం ఉదయం ఫిర్యాదు నమోదు కాగా, నేరారోపితులు నలుగురిని మద్యాహ్నం రెండున్నర లోపు అరెస్ట్ చేయడం జరిగిందని, సంబంధిత సెక్షన్ల ప్రకారం వారిపై చర్యలు గైకొనడం జరుగుతుందన్నారు. బాలికలు, మహిళల రక్షణకు చేపట్టిన చర్యల్లో భాగంగా పోలీస్ శాఖ ..శక్తి యాప్.. ను అందుబాటులోకి తెచ్చిందని, విద్యార్థినులు, వర్కింగ్ ఉమెన్ తమ పట్ల జరిగే అకృత్యాల నుండి రక్షణ పొందేందుకు ఈ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే శక్తి యాప్ గురించి బాలికలు, మహిళలందరికి తెలియజేసి అవసర సమయాల్లో వినియోగించుకునేలా చైతన్య పరచాలని మీడియాను కోరారు. ఈ సమావేశంలో రంగారాయ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.ఏ. విష్ణువర్ధన్, జిజిహెచ్ ఇన్చార్జి సూపరింటెండెంట్ డా.పి.శ్రీనివాసన్, ఆర్ఎంసి పారామెడికల్ కోర్సుల కో ఆర్డినేటర్ డా.కె.సతీష్ పాల్గొన్నారు.

## భారతీయ న్యాయ వ్యవస్థ భిన్నమైన సవాళ్లను ఎదుర్కొంటున్నది: సీజేఐ



**జూలై12, భారతీయ న్యాయ వ్యవస్థ** చాలా భిన్నమైన సవాళ్లను ఎదుర్కొంటున్నదని, దాంట్లో ఉన్న లోపాలను సరి చేయాల్సిన అవసరం ఉందని సీజేఐ బీఆర్ గవాయ్ తెలిపారు. హైదరాబాద్లోని నల్సార్ యూనివర్సిటీలో జరిగిన స్నాతకోత్సవంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లే విద్యార్థులు స్కాలర్షిప్ల ఆధారంగా వెళ్లాలని, కుటుంబంపై ఆర్థిక భారం మోపకుండా ఉండాలని ఆయన సూచన చేశారు. మన భారతీయ న్యాయ వ్యవస్థను సమూలంగా మార్చాల్సిన అవసరం ఉందని, ఆ సవాళ్లకు తగినట్లు పౌరులు రాణిస్తారని భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. భారతీయ న్యాయ వ్యవస్థ భిన్నమైన సవాళ్లను ఎదుర్కొంటున్నది భారతీయ న్యాయ వ్యవస్థ భిన్నమైన సవాళ్లను ఎదుర్కొంటున్నది: సీజేఐ ఉత్తమ టాలెంట్ మన దేశం, న్యాయ వ్యవస్థ.. రెండూ భిన్నమైన సవాళ్లను ఎదుర్కొంటున్నాయని, కొన్ని కేసుల్లో విచారణ దశాబ్దాల పాటు సాగుతుందని, కొన్నేళ్ల జైలు జీవితం అనుభవించిన తర్వాత వాళ్లు నిర్దోషులని కొన్ని కేసుల్లో తేలుతున్నాయని సీజేఐ బీఆర్ గవాయ్ తెలిపారు. మన వద్ద ఉన్న ఉత్తమ టాలెంట్ ఆ సమస్యలను తీర్చుతుందని భావిస్తున్నట్లు చెప్పారు. పాస్ అవుట్ అవుతున్న గ్రాడ్యుయేట్లు సమగ్రతపై దృష్టి పెట్టాలన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, సుప్రీంకోర్టు జడ్జీ పీఎస్ నర్సింహా, తెలంగాణ సీజే సుజోయ్ పాల్ స్నాతకోత్సవంలో పాల్గొన్నారు. డాక్టర్ బిఆర్ గవాయి న్యాయమూర్తి ఎవరు? భూషణ్ రామకృష్ణ గవై (జననం 24 నవంబర్ 1960), బిఆర్ గవైగా ప్రసిద్ధి చెందిన ఒక భారతీయ న్యాయవాది, ప్రస్తుతం 14 మే 2025 నుండి భారతదేశ 52వ ప్రధాన న్యాయమూర్తిగా పనిచేస్తున్నారు. ఆయన బాంబే హైకోర్టు మాజీ న్యాయమూర్తి మరియు ప్రస్తుతం కొన్ని జాతీయ న్యాయ విశ్వవిద్యాలయాల (విలిగేలు) ఛాన్సలర్గా కూడా పనిచేస్తున్నారు. బిఆర్ గవాయ్ కేసు ఎంత ప్రసిద్ధి చెందింది? మే 24, 2019న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందిన జస్టిస్ గవాయ్, ఆర్టికల్ 370, ఎలక్టోరల్ బాండ్లు మరియు రూ. 1,000 మరియు రూ. 500 కరెన్సీ నోట్ల రద్దు వంటి విప్లవాత్మక తీర్పులు ఇచ్చిన రాజ్యాంగ ధర్మాసనాలలో భాగంగా ఉన్నారు.

# కానిస్టేబుల్ రాత పరీక్షా ఫలితాలు విడుదల




**జూలై12, పోలీసు కానిస్టేబుల్స్** నియామకాల కోసం రాత పరీక్షలో 33,921 మంది ఎంపికైనట్లు పోలీసు రిక్రూట్మెంట్ బోర్డు రాజీవ్ కుమార్ మీనా తెలిపారు. గత నెల 1వ తేదీన నిర్వహించిన ఈ పరీక్షకు మొత్తం 37,600 మంది హాజరవగా, వీరిలో పురుషులు 32,364 మంది, మహిళలు 5,236 మంది ఉండగా, ఎంపికైన వారిలో పురుషులు 29,211 మంది, మహిళలు 4,710 మంది ఉన్నారని గురువారం విడు దల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 5 కేంద్రాల్లో ఈ పరీక్ష నిర్వహించగా విశాఖపట్నం కేంద్రంలో 10,354, కాకినాడ కేంద్రంలో 5,502, గుంటూరు కేంద్రంలో 7,323, 6,320, తిరుపతి కేంద్రంలో 4,417 మంది ఎంపికయ్యారని వెల్లడించారు. అభ్యర్థులు వారి మార్కుల జాబితాల కోసం వెబ్సైట్ను సందర్శించాలని సూచించారు. కానిస్టేబుల్ రాత పరీక్షా ఫలితాలు విడుదల కానిస్టేబుల్ రాత పరీక్షా ఫలితాలు విడుదల చెల్లించిన ఫీజును అభ్యర్థులు వారి ఒఎంఆర్ షీట్లను పరిశీలించు కునేందుకు ఈ నెల 10వ తేదీ నుంచి 12వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకూ వెబ్సైట్లో అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. ఒఎంఆర్ వెరిఫికేషన్ కోసం ఈ నెల 12వ తేదీన సాయంత్రం 5 గంటలలోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడంతోపాటు రూ.వెయ్యి ఫీజు చెల్లించాలని తెలిపారు. వెరిఫికేషన్లో మార్కులు పెరిగితే చెల్లించిన ఫీజును అభ్యర్థికి వెనక్కి ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ ఫలితాల వివరాలను ఎస్ఎంఎస్, ఇమెయిల్ ద్వారా పంపనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాల కోసం, 94414 50639 లేదా 91002 03323 నంబర్లకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల లోపు సంప్రదించవచ్చని సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు విభాగానికి కొత్త డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గా హరీష్ కుమార్ గుప్తా సర్ బాధ్యతలు స్వీకరించారు. డీజీపీ జీతం ఎం? భారతదేశంలో డీజీపీ స్థాయి అధికారి జీతం సుమారుగా ప్రతి నెలకు ..2,25,000 ఉంటుంది. ఇది ఒక రాష్ట్ర పోలీస్ విభాగంలో ఐపీఎస్ అధికారికి లభించే అత్యున్నత హోదా.


వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి



DOWNLOAD


## కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్కు బాంబు బెదిరింపు!

**జూలై12, బాంబు తో పేల్చివేస్తామని** కేంద్ర మంత్రి, లోక్జనశక్తి పార్టీ అధ్యక్షుడు చిరాగ్ పాశ్వాన్కు బెదిరింపు వచ్చింది. సోషల్ మీడియా ఇన్స్టా అకౌంట్ ద్వారా ఆ బెదిరింపునకు పాల్పడ్డారు. పాశ్వాన్ ను చంపేస్తామని సోషల్ మీడియా ద్వారా గుర్తు తెలియని వ్యక్తి బెదిరించారు. బాంబుతో ఆ నేతపై దాడి చేస్తామని ఆగంతకుడు తన పోస్టులో తెలిపాడు. ఆ పార్టీకి చెందిన ప్రతినిది రాజేశ్ భట్.. ఈ నేపథ్యంలో పాట్నా సైబర్ క్రైం పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఐటీ చట్టంలోని 66ఎఫ్ సెక్షన ప్రకారం కేసు నమోదు చేశారు. ఈ సెక్షన్ సైబర్ టెర్రరిజం డీల్ చేస్తుంది. ఇక భారతీయ న్యాయ సంహితలోని 351(2) సెక్షన్ కూడా నమోదు చేశారు. కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్కు బాంబు బెదిరింపు కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్కు బాంబు బెదిరింపు నేరపూరిత ఇన్స్టాగ్రామ్లో చావు బెదిరింపులు చేశారు. టైగర్ మిరాజ్ ఇదిసి పేరుతో ఇన్స్టా అకౌంట్ ఉన్నది. పాశ్వాన్ కు విపరీతమైన పాపులారిటీ వస్తున్న నేపథ్యంలో ఆ బెదిరింపులు చేస్తున్నట్లు తెలుస్తోంది. బీహార్లో అసెంబ్లీ ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో ఈ ఘటన చోటుచేసుకున్నది. చంపేస్తామని బెదిరించడం



నేరపూరిత ఉద్దేశాన్ని బయటపెడుతుందని భట్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. జూలై 11వ తేదీ రాత్రి 9 గంటలకు మంత్రి పాశ్వాన్కు ప్రాణహాని బెదిరింపు వచ్చినట్లు సైబర్ డీసీపీ నితీశ్ చంద్ర ధరియా తెలిపారు. పాట్నా సైబర్ పోలీస్ స్టేషన్లోకేసు బుక్ చేశారు.

## ఈరోజు సిట్ విచారణకు హాజరవుతున్న విజయసాయిరెడ్డి



**జూలై12, ఆంధ్రప్రదేశ్లో సంచలనం** సృష్టించిన లిక్కర్ స్కామ్ కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. ఇప్పటికే పలువురు రాజకీయ నాయకులు, సంబంధిత అధికారులు సిట్ విచారణకు హాజరైన తరుణంలో, ఇప్పుడు మాజీ రాజ్యసభ సభ్యుడు మరియు వైసీపీ కీలక నాయకుడు విజయసాయిరెడ్డి మరోసారి విచారణకు హాజరవుతున్నారు. సిట్ నోటీసులకు స్పందనగా విచారణకు హాజరువిజయసాయిరెడ్డి కి సిట్ అధికారులు ఇటీవల నోటీసులు జారీ చేశారు. ఉదయం 10 గంటలకు సిట్ కార్యాలయానికి రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ క్రమంలో విజయసాయిరెడ్డి చేసిన తాజా ట్వీట్ ఆసక్తికరంగా మారింది. భగవద్గీత శ్లోకంతో ట్వీట్ – రాజకీయ సంకేతమా? విచారణకు హాజరయ్యే క్రమంలో విజయసాయిరెడ్డి తన అధికారిక ట్విట్టర్ ఖాతాలో చేసిన తాజా ట్వీట్ రాజకీయ వర్గాల్లో చర్చనీ యాంశంగామారింది. భగవద్గీతలోని కర్మణ్యే వాధికారస్తే మాఫలేషు కదాచ! మా కర్మఫలహేతుర్భూ: మా తేసంగో స్వకర్మణి!!” శ్లోకాన్ని ఆయన ట్వీట్ చేశారు. కర్మలను ఆచరించుట యందే నీకు అధికారము కలదు. కానీ వాని ఫలితముల మీద లేదు. నీవు కర్మఫలములకు కారణం కారాదు. అట్లని కర్మలను చేయుట మానరాదు” అంటూ దాని అర్థాన్ని కూడా వివరించారు. ఈ ట్వీట్ ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. లిక్కర్ స్కామ్ కేసులో విజయసాయిరెడ్డి పాత్రపై అనుమానాలు? లిక్కర్ స్కామ్ కేసులో ఇప్పటివరకు విచారణ ఎదుర్కొన్న పలువురిలో విజయసాయిరెడ్డి పేరు కూడా ప్రస్తావనకు రావడం, ఆయనపై ప్రశ్నలు వేయడం, రాజకీయ దుమారం రేపింది. అయితే అధికారికంగా ఆయనపై ఎలాంటి కేసు నమోదు కాలేదు. కానీ సిట్ దర్యాప్తులో కొత్త వివరాలు వెలుగులోకి రావడంతో, ఆయన నుంచి మరింత సమాచారం సేకరించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు .

# 1300 మంది అధికారులను తొలగిస్తున్న ట్రంప్!

**అమెరికా, జూలై 12** అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ప్రభుత్వ ఉద్యోగాలపై ఉక్కుపాదం మోపడం స్టార్ట్ చేసాడు. తాజాగా విదేశాంగ శాఖలో పనిచేస్తున్న సీనియర్ ఉద్యోగుల తొలగింపు ప్రక్రియ ప్రారంభమైనట్టు సమాచారం. ట్రంప్ యంత్రాంగం ఇప్పటికే పెద్ద సంఖ్యలో ఉద్యోగులను లక్ష్యంగా చేసుకుని చర్యలు చేపడుతోందని పలు మీడియా సంస్థలు పేర్కొన్నాయి.1300 మందికి తొలగింపు నోటీసులు ఈ తొలగింపు ప్రక్రియలో భాగంగా మొత్తం 1300 మంది ఉద్యోగులకు నోటీసులు జారీ చేయడం ప్రారంభమైందని సమాచారం. వీరిలో 1107 మంది సివిల్ సర్వెంట్లు కాగా, మిగిలిన 246 మంది స్థానిక దౌత్య వేత్తలుగా ఉన్నారు. వారందరికీ 120 రోజుల సెలవులు ఇవ్వనున్నారు. ఈ సెలవు గడువు తర్వాత అధికారికంగా ఉద్యోగాల నుంచి తొలగింపునకు ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలుస్తోంది. ప్రభుత్వ వ్యవస్థలో ఊహించని మార్పులు ఈ చర్యలతో అమెరికా విదేశాంగ వ్యవస్థలో భయానకత వాతావరణం ఏర్పడుతోంది. ఇప్పటికే పలువురు ఉద్యోగులు భవిష్యత్‌పై ఆందోళనకు లోనవుతున్నారు. ట్రంప్ పాలనలో మళ్లీ ఆ లాంటి పాలనా శైలి తిరిగొస్తుందనే భావనతో ప్రభుత్వ శాఖల్లో చర్చలు ఊపందుకున్నాయి. ఉద్యోగాల భద్రతపై ప్రభావం పడుతుందనే ఆందోళన మరింత పెరుగుతోంది.



# డబ్ల్యూటీసీ లో చరిత్ర సృష్టించిన బుమ్రా..

**జూలై 12** తొలి బౌలర్‌గా టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా మరోసారి చరిత్ర సృష్టించాడు. తన బౌలింగ్ ప్రతిభతో మ్యాచ్‌లను తిప్పేసే శక్తి ఉన్న బుమ్రా, ఇప్పుడు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (జగిడి) చరిత్రలో అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో అత్యధిక సార్లు ఐదు వికెట్ల ఘనతను అందుకున్న తొలి బౌలర్‌గా బుమ్రా కొత్త రికార్డు నెలకొల్పాడు. ఐదు టెస్టుల అండర్సన్ సచిన్ ట్రోఫీలో భాగంగా లార్డ్స్ వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న మూడో టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో జస్‌ప్రీత్ బుమ్రా (5/74) ఐదు వికెట్ల ఘనతను అందుకున్నాడు. జస్‌ప్రీత్ బుమ్రాకు డబ్ల్యూటీసీలో ఇది 12వ ఐదు వికెట్ల ఘనత. ఈ క్రమంలో అతను రవిచంద్రన్ అశ్విన్ రికార్డ్‌ను అధిగమించాడు. రవిచంద్రన్ అశ్విన్ 11 సార్లు ఐదు వికెట్ల ఘనతను అందుకున్నాడు. లార్డ్స్ టెస్ట్ లో జూగిన చరిత్రలో అత్యధికసార్లు ఐదు వికెట్ల ప్రదర్శన సాధించిన బౌలర్ల జాబితా ఇదే.జస్‌ప్రీత్ బుమ్రా (భారత్): 37.. మ్యాచ్‌లు 12,రవిచంద్రన్ అశ్విన్ (భారత్): 41 మ్యాచ్‌లు 11,పాట్ కమిన్స్ (ఆస్ట్రేలియా): 50 మ్యాచ్ లు 10,నాథన్ లియాన్ (ఆస్ట్రేలియా): 53 మ్యాచ్‌లు 10,ప్రభాత్ జయ సూర్య : 19 మ్యాచ్‌లు9. ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జోరూట్‌ను అత్యధి కసార్లు ఔట్ చేసిన బౌలర్‌గా కూడా బుమ్రా రికార్డ్ సాధించాడు. ఈ క్రమం లో ప్యాట్



కమిన్స్ రికార్డ్‌ను బుమ్రా అధిగమించాడు. లార్డ్స్ టెస్ట్‌లో సెంచరీతో చెలరేగిన జోరూట్‌ను బుమ్రా క్లీన్ బౌల్డ్ చేశాడు. టెస్ట్‌ల్లో అతన్ని ఔట్ చేయడం బుమ్రాకు 11వ సారి కాగా అంతర్జాతీయ క్రికెట్‌లో 15వ సారి. వన్డేల్లో మూడు సార్లు ఔట్ చేసిన బుమ్రా, టీ20ల్లో ఒకసారి పెవిలియన్ చేర్చాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో జోరూట్‌ను ప్యాట్ కమిన్స్ 14సార్లు ఔట్ చేశాడు. టెస్ట్‌ల్లో అతన్ని 11 సార్లు పెవిలియన్ చేర్చిన కమిన్స్, వన్డేల్లో మరో మూడు సార్లు ఔట్ చేశాడు.

# వింటూరా సరదాగా టీజర్ చూసారా?

**టాలీవుడ్‌లో, జూలై 12** కంటెంట్‌కి ప్రాధాన్యమిచ్చే ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్, ఇప్పుడు మరో ప్రత్యేకమైన కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నది. ఈ సంస్థ తాజా చిత్రరవీసా, వింటూరా సరదాగా, యువతలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది.ఈ చిత్రంలో మహేష్ బాబు మేనల్లుడు అశోక్ గల్లా హీరోగా నటించగా, హీరోయిన్‌గా శ్రీగౌరీప్రియ ఎంపికయ్యారు. అలాగే, రాహుల్ విజయ్, శివాత్మిక రాజశేఖర్ వంటి ప్రతిభావంతులైన యాక్టర్లు కూడా ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు.ఈ చిత్రంతో ఉద్భవ్ అనే యువ దర్శకుడు టాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్నాడు. ఆయన రచించిన స్క్రిప్ట్‌ను సితార ఎంటర్‌టైన్‌మెంట్ నమ్మి ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించటం విశేషం. దర్శకుడిగా ఆయన మొదటి సినిమానే అయినా, టీజర్‌ను బట్టి చెప్పాలంటే, కథ, నిర్మాణ విలువలు అన్నీ కూడా బాగా కనిపిస్తున్నాయి. ఈ సినిమా కథ అమెరికాలో చదువుకుంటున్న భారతీయ విద్యార్థుల జీవితాల ఆధారంగా సాగుతుంది. విదేశాల్లో ఉన్నప్పుడు యువత ఎదుర్కొనే సాంస్కృతిక భిన్నతలు, విపరీతమైన పరిసితులు, ప్రేమ - ఫ్రెండ్‌షిప్ - ఎమోషన్ అన్నీ కలబోసిన ప్రేమకథగా వీసా - వింటూరా సరదాగా తెరకెక్కుతోంది. టీజర్ చూస్తే.. హీరో హీరోయిన్ల మధ్య హాస్యంతో కూడిన రొమాంటిక్ కెమిస్ట్రీ, ఫ్రెండ్‌షిప్ ఎలిమెంట్స్, కొత్త వాతావరణంలో సాగే కథనంతో ఈ చిత్రం ఫ్రెష్‌గా అనిపిస్తుంది.



# గాజాలో కేజీ చక్కెర రూ.7వేలు, లీటర్ పెట్రోల్ రూ.2 వేలు

**ఇజ్రాయెల్ జూలై 12** చేస్తున్న భీకర యుద్ధంతో ఆర్థికంగా కుదేలైన గాజాలో పరిస్థితులు మరింత దారుణంగా మారినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆహారం, ఔషధాలు, ఇంధన కొరత ఎదుర్కొంటున్న పాలస్తీనియన్లకు కరెన్సీ కష్టాలు తీవ్రంగా మారాయి. యుద్ధం నేపథ్యంలో అక్కడి బ్యాంకులు, ఏటీఎంలు పనిచేయక పోవడంతో తాజా పరిస్థితి తలెత్తింది. రోజువారీ ఖర్చులకు అవసరమైన నగదు కోసం మధ్యవర్తులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. గతంలో ఐదు శాతం కమీషన్ తీసుకున్న దళారులు ఇప్పుడు ఏకంగా 40 శాతానికి పెంచేశారని, దీంతో నిత్యవసరాలు కొనేందుకు ఆస్తులు అమ్ముకోవాల్సిన పరిస్థితి వచ్చిందని పాలస్తీనా వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, భారీ నిరుద్యోగిత సాధారణంగా గాజా వాసులు చాలా లావాదేవీలకు ఇజ్రాయెల్ కరెన్సీ షెకెల్‌ను వినియోగిస్తారు. కానీ, యుద్ధం నేపథ్యంలో పాలస్తీనియన్లకు నగదు సరఫరాను ఇజ్రాయెల్ నిలిపి వేసింది. ఇలా ఓవైపు కొత్త కరెన్సీ నిలిచి పోగా, పాతవి, చిరిగిపోయిన, పాడైన నోట్లను వ్యాపారులు అనుమతించకపోవడం స్థానికులకు మరింత ఇబ్బందికరంగా మారింది. షెకెల్స్‌ను డాలర్‌లోకి మార్చేందుకు భారీగా కమీషన్ హమాస్ ఆయుధాల కొనుగోలు సామర్థ్యాన్ని తగ్గించ చడంలో భాగంగా ఇజ్రాయెల్ గాజాలోకి నగదు ను నిలిపివేసినట్లు తెలుస్తోంది. ఇదే సమయం లో స్థానికంగా ఉండే సంపన్న కుటుంబాలు బ్యాంకుల నుంచి డబ్బులు ఉపసంహరించుకొని దేశం విడిచి వెళ్లిపోయారనే వాదన కూడా ఉంది. విదేశీ వ్యాపారులు కూడా వస్తువుల విక్రయాలకు నగదునే డిమాండ్ చేస్తుండటం కొరతకు కారణాలని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుంటున్న బ్రోకర్లు, షెకెల్స్‌ను డాలర్‌లోకి మార్చేందుకు భారీగా కమీషన్ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. కేజీ చక్కెర రూ.7వేలు రవాణాతోపాటు కూరగాయలు, ఆహారం, నీరు, ఔషధాలు ఇలా ఏది కొనాలన్నా నగదు అవసరమని,. కూరగాయలు, ఆహారం, నీరు, ఔషధాలు ఇలా ఏది కొనాలన్నా నగదు అవసరమని దీని కోసం అన్నీ అమ్ముకోవాల్సి వస్తోందని అంటున్నారు. పిండి, ఆహారపదార్థాలు కొనేందుకు తన బంగారాన్నే అమ్మేశానని మెడికల్ షాప్ యజమాని షాహిద్ అజ్జూర్ వాపోయారు. యుద్ధంతో తన వ్యాపారమంతా నాశనమైందన్న ఆయన, ప్రస్తుతం కుటుంబ పోషణకు భారీగా ఖర్చు చేయాల్సి వస్తోందని వాపోతున్నారు. గతంలో రెండు రోజులకు నాలుగు డాలర్లు ఖర్చు కాగా తాజాగా, ఇప్పుడది 12 డాలర్లకు పెరిగిందని చెప్పారు.



# ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం నివేదికలో షాకింగ్ విషయాలు

**జూన్ 12న అహ్మదాబాద్ లో** కూలిపోయిన ఎయిర్ ఇండియా బోయింగ్ డ్రీమ్‌లైనర్ విమానం ప్రాథమిక దర్యాప్తు నివేదిక బయటకు వచ్చింది. టేకాఫ్ అయిన కొన్ని క్షణాల్లోనే విమానం రెండు ఇంజిన్లలో ఇంధన సరఫరా ఆగిపోయిందని 15 పేజీల నివేదికలో వెల్లడైంది. దీని కారణంగా, విమానం యొక్క థ్రస్ట్ ఆగిపోయి అది నేరుగా నేలపై కూలింది. ఈ ప్రమాదంలో విమానంలో ఉన్న 241 మంది ప్రయాణికులలో 240 మంది మరణించారు.ఒక్క ప్రయాణికుడు మాత్రమే ప్రాణాలతో బయట పడ్డాడు. విమానం టేకాఫ్ అయిన వెంటనే.. రెండు ఇంజిన్ల ఇంధన నియంత్రణ స్విచ్‌లు కట్‌ఆఫ్ స్థానానికి వెళ్లి, ఇంధన సరఫరాను నిలిపివేసాయని తాజా నివేదిక పేర్కొంది. ఈ చర్య ఉద్దేశపూర్వకంగా జరిగిందా లేదా అనుకోకుండా జరిగిందా అనే దానిపై ఇంకా స్పష్టత లేదు. కాక్‌పిట్ వాయిస్ రికార్డర్ లోని సంభాషణ ప్రకారం, ఒక పైలట్ మరొకరిని ఇంధనాన్ని ఎందుకు ఆపివేసాడని అడిగాడు, కానీ అతను నేను ఆఫ్ చేయలేదంటూ చెప్పడం వినిపించింది. క్రాష్‌కు కొన్ని సెకన్ల ముందు.. దాదాపు 10 సెకన్ల తర్వాత, రెండు స్విచ్‌లను తిరిగి రన్ పొజిషన్‌లో ఉంచి, రెండు ఇంజిన్లను పునఃప్రారంభించే ప్రయత్నం చేశారు. అయితే, ఒక ఇంజిన్ మాత్రమే పూర్తిగా పునఃప్రారంభించగలిగింది, మరొకటి తగినంత శక్తిని ఉత్పత్తి చేయలేక పోయింది. క్రాష్‌కు కొన్ని సెకన్ల ముందు, పైలట్ మేడే, మేడే, మేడే" అని అత్యవసర కాల్ ఇచ్చాడు. అయితే అప్పటికే చాలా ఆలస్యం అయింది.టేకాఫ్ నుండి క్రాష్ వరకు మొత్తం సంఘటన కేవలం 30 సెకన్లలో జరిగిపోయింది. విమానం రన్‌వే నుండి బయలు దేరిన కొద్దిసేపటికే చెట్లను ఢీకొడుతూ హాస్టల్‌పైకి దూసుకెళ్లింది. దర్యాప్తు సంస్థ ప్రకారం, బోయింగ్ 7878 విమానం లేదా దాని బిని బిన్ల1తీ ఇంజిన్ ఆపరేషన్‌పై ఎటువంటి సూచనలు జారీ



చేయాల్సిన సాంకేతిక లోపం ఇప్పటివరకు కనుగొనబడలేదు. ఈ నివేదిక 2018లో గేలీ నీతితి జారీ చేసిన ఎయిర్‌వర్థినెస్ బులెటిన్‌ను కూడా ప్రస్తావించింది. లాకింగ్ మెకానిజం యాక్టివేట్ చేయబడకపోతే బోయింగ్ 737, 787 విమానాలలో ఇంధన స్విచ్‌లు కట్‌ఆఫ్ రన్‌లోకి వెళ్ల వచ్చని హెచ్చరించింది. ఇది తప్పనిసరి కానందున ఎయిర్ ఇండియా విమానాలను ఈ అంశంపై ఎప్పుడూ తనిఖీ చేయలేదు. క్రాష్‌కు కొన్ని సెకన్ల ముందు.. ఈ దర్యాప్తులో..విమానంలోని ఇద్దరు పైలట్ల నేపథ్యాన్ని కూడా పరిశీలి స్తున్నారు. ఈ విమానాన్ని కెప్టెన్ సుమిత్ కెప్టెన్ సుమిత్ సభర్వాల్ నడిపించారు, ఆయనకు 8,500 గంటల విమానయాన అనుభవం ఉంది. కో పైలట్ క్లైవ్ కుందర్‌కు 1,100 గంటల విమానయాన అనుభవం ఉంది, కెప్టెన్ పర్యవేక్షణ పాత్రలో ఉన్నాడు.

# బంగారం ధరలు తగ్గుముఖం

**బంగారం ధరలు** గణనీయంగా తగ్గిపోయాయి. అమెరికా ఉద్యోగ డేటా వెలువడిన తర్వాత అలాగే వాణిజ్య సుంకాల అంశంలో గేలీచైనా మధ్య యుద్ధ విరమణ గడువు దగ్గర పడుతున్న వేళ, గ్లోబల్ మార్కెట్లలో పసిడి ధరపై తీవ్ర ప్రభావం చూపింది.ప్రస్తుతం 100 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 6,000 తగ్గి రూ. 9,87,200కి చేరింది. 10 గ్రాముల ధర రూ. 600 తగ్గి రూ.98,720కి చేరింది. ఇదే తరహాలో 22 క్యారెట్ల బంగారం ధరలు కూడా తగ్గాయి. లీదిశ్రీ బంగారం ధరలు రూ. 96,735 కనిష్ట స్థాయిని తాకి రూ. 96,988 వద్ద నిలిచాయి. వెండి మార్కెట్లో మాత్రం స్వల్ప లాభాలు నమోదయ్యాయి. బంగారం ధరల తగ్గదలకు ప్రధాన కారణాలు బంగరం ధరల తగ్గదలకు ప్రధాన కారణాలు ఏంటంటే.. అమెరికా ఉద్యోగ మార్కెట్ లో స్థిరత్వం కొరవడటంగా చెప్పుకోవచ్చు. దీనితో పాటుగా వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గే సూచనలు కనిపిస్తుండటంతో పెటుబడిదారులు బంగారాన్ని వదిలి ఇతర అంశాల వైపు పెట్టుబడులకు ప్లాన్ చేస్తున్నారు. దీనికి తోడు అమెరికావియత్నాం మధ్య కొత్త వాణిజ్య ఒప్పందం కూడా బంగారం ధర తగ్గుదలకు కారణమైంది. ప్రస్తుతం బంగారం ధరలు రిద్ధిసిద్ధి బులియన్స్ ఎండీ పృథ్వీరాజ్ కొఠారి ప్రకారం.. రంగంలో జీతాల తగ్గుదల మార్కెట్‌ను దెబ్బతీస్తోంది. మరింత ఉదార ద్రవ్య విధానం కోసం వాదనలు పెరుగుతున్నాయి. ఇక ట్రేడింగ్ పరంగా బంగారం 3,300 డాలర్లు (రూ. 96,000) నుంచి 3,400 డాలర్ల (రూ. 98,500) స్థాయిలో ట్రేడ్ అవుతుందని అంచనా.

# మయన్మార్ లో వైమానిక దాడిలో 23 మంది మృతి

**మయన్మార్ లో జూలై 12** ని సగయింగ్ ప్రాంతంలో జరిగిన వైమానిక దాడి తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. శాంతియుతంగా ఉండాల్సిన బౌద్ధారామంపై సైన్యం దాడి చేయడంతో 23 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.ఈ దాడిలో 30 మందికి పైగా గాయపడినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. బాధితుల్లో పది మందికి పైగా పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. తిరుగుబాటుదారుల నేతల సమాచారం ప్రకారం, దాడి జరిగిన బౌద్ధారామంలో చుట్టుపక్కల గ్రామాల నుంచి దాదాపు 150 మంది శరణార్థులు ఉన్నారు. వారిలో ఎక్కువ మంది మహిళలు, చిన్నారులే. ఇది పక్కా నివాస స్థలం కాకపోయినా, భద్రత కోసం అక్కడ తల దాచుకున్నవారు, ఈ దాడికి బలయ్యారు. సైన్యం ఇప్పటికీ మోనం పాటిస్తోంది ఈ దాడిపై మయన్మార్ మిలటరీ ఇప్పటి వరకు ఏ విధమైన అధికారిక ప్రకటన చేయలేదు. అయినప్పటికీ, స్థానికంగా ఉండే ప్రజలు, తిరుగుబాటుదారులు దీనిని ప్రతీకార దాడిగా అభివర్ణిస్తున్నారు. 2021లో అంగ్ సాన్ సూకీ ప్రభుత్వాన్ని సైన్యం తొలగించినప్పటి నుంచి మయన్మార్‌లో పరిస్థితులు అశాంతిగా మారాయి. ప్రజలు మొదట్లో శాంతియుత నిరసనలతో స్పందించగా, తర్వాత



సైనిక దాడులు, అరెస్టులు, హింసాత్మక ఘటనలు దేశాన్ని తలకిందులు చేశాయి. ఆయుధాల వైపు మొగ్గిన తిరుగుబాటుదారులు నిరసనలను అణిచివేస్తూ ముందుకెళ్లిన సైన్యం తీరు వల్లే తిరుగుబాటుదారులు ఆయుధాలకు మొగ్గు చూపారు. ప్రస్తుతం దేశం అంతర్యుద్ధ పరిస్థితుల్లో చిక్కుకుంది. ప్రతి రోజు ఎక్కడో ఒకచోట పౌరులే బలైపోతున్నారు. ఈ దాడి మయన్మార్‌లో పరిస్థితి ఎంత దారుణంగా ఉందో చాటుతోంది. శరణార్థులకు ఆశ్రయం కల్పించే బౌద్ధ మఠాలు కూడా గులికల లక్ష్యంగా మారుతున్నాయి. మానవ హక్కుల సంస్థలు ఈ ఘటనపై అంతర్జాతీయ దర్యాప్తు జరపాలని డిమాండ్ చేస్తోంది.

# పాక్ పై బలూచిస్తాన్ దాడి..50 మంది సైనికులు మృతి

**పాక్ జూలై 12** పై బలూచిస్తాన్ దాడి: తీలిసీ ఆపరేషన్ లో 50 మంది సైనికుల మృతి దాడుల పై దృష్టి: ఆపరేషన్ బలూచిస్తాన్ లిబరేషన్ ఫ్రంట్ ఆపరేషన్ తీతిలీ పేరుతో 3 రోజుల పాటు (జూలై 9 - జూలై 11) భారీ దాడులు చేపట్టింది. మొత్తం 84 పాక్ ఆర్మీ స్థావరాలపై దాడులు చేశారు. ఈ దాడుల్లో 50 మంది పాక్ సైనికులు మృతి చెందగా, 51 మందికి పైగా గాయాలు అయ్యాయి. మిలిటరీ ఇంటెలిజెన్స్ పై దాడులు బీఎల్ఎఫ్ ప్రకారం, 9 మంది నిఘా సంస్థల ఏజెంట్లు ఈ దాడుల్లో మరణించారు. ఇది పాక్ ఇంటెలిజెన్స్ వ్యవస్థకు పెద్ద ఎదురుదెబ్బగా అభివర్ణిస్తున్నారు. పాక్ సైనిక సదుపాయాల నాశనం 7 మొబైల్ టవర్లను ధ్వంసం చేశారు. 22 ప్రాంతాల్లో సైనిక స్థావరాలపై దాడులు చేశారు. పాక్ ఆర్మీకి చెందిన యుద్ధ యంత్రాలను ధ్వంసం చేశారు. 24 మైనింగ్ ట్రక్కులు, గ్యాస్ ట్యాంకర్లు నాశనం చేశారు. ఐదు కంటే ఎక్కువ నిఘా డ్రోన్లు, క్వాడ్ కాప్టర్లను కాల్చివేశారు. దాడులు జరిగిన ప్రాంతాలు ఈ మొత్తం ఆపరేషన్ బలూచి స్తాన్‌లోని: మక్రాన్, రేఖ్షాన్, కోల్వా, సరవాన్, ఝలావన్, కోఎసులైమాన్, బేలా, కచ్చివంటి ప్రాంతాల్లో జరిగింది. బీఎల్ఎఫ్ సందేశం పాక్ బలహీనమైందని, బలూచ్ ప్రజల్ని ఎట్టి పరిస్థితుల్లో అణిచివేయలేరని స్పష్టం చేసింది. దీనివల్ల పాకిస్తాన్ నిఘా వ్యవస్థ దెబ్బతింది. ఈ మొత్తం ఆపరేషన్ బలూచిస్తాన్‌లోని మక్రాన్, రేఖ్షాన్, కోల్వా, సరవాన్, ఝలావన్, కోఎసులైమాన్, బేలా, కచ్చి వంటి ప్రాంతాలలో జరిగిందని బీఎల్ఎఫ్ చెప్పింది.ఈ దాడులను బలూచిస్తాన్ లిబరేషన్ ఫ్రంట్ (బీఎల్ఎఫ్) "ఆపరేషన్ తీతిలీ" పేరుతో పక్కా యుద్ధతంత్రంతో నిర్వహించింది. మూడు రోజుల పాటు కొనసాగిన ఈ ఆపరేషన్‌లో పాక్ ఆర్మీ



కి చెందిన అనేక స్థావరాలు, ఆయుధాలు, లాజిస్టిక్ వాహనాలు ధ్వంసమయ్యాయి. ముఖ్యంగా, మిలిటరీ ఇంటెలిజెన్స్ కార్యాలయాలపై నేరుగా దాడి చేయడం ద్వారా పాక్ నిఘా వ్యవస్థను అస్తవ్యస్తం చేసింది.పాక్ సైనికులపై ఈ స్థాయిలో జరిగిన దాడులు ఇటీవలి కాలంలోనే అత్యంత భారీగా పరిగణించబడుతున్నాయి.

# 23 నుంచి పిఇసెట్ 2025 కౌన్సెలింగ్

**హైదరాబాద్, జూలై 12 :** రాష్ట్రంలో రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బిపిఈడి, డిపిఈడి కాలేజీల్లో ఫిజికల్ ఎడ్యుకేషన్(పిఈ) కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన పిఈ సెట్ 2025 కౌన్సెలింగ్ ఈ నెల 23 నుంచి ప్రారంభం కానుంది. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ ఈ నెల 14న జారీ చేయనున్నారు. ఎడ్ సెట్, పిఈ సెట్ల అడ్మిషన్ల కమిటీ సమావేశం కార్యాలయంలో జరిగింది. సమావేశంలో ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి బాల కిష్టా రెడ్డి, వైస్ చైర్మన్లు ప్రొఫెసర్ పురుషోత్తం, ఎస్కే మహమూద్, కార్య దర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్, అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి తోపాటు అడ్మిషన్ల కమిటీ సభ్యులు హాజరయ్యారు. పిఇసెట్2025 కౌన్సెలింగ్లో భాగంగా ఈ నెలలో జారీ చేయనున్నారు. 14న నోటిఫికేషనను అభ్యర్థులు తమ వివరాలను ఆన్లైన్లో అప్లోడ్ చేసుకోవడానికి 23 నుంచి 29 వరకు అవకాశం కల్పించారు. ఇదే సమయంలో సర్టిఫికెట్ వెరిఫికేషను నిర్వహించనున్నారు. స్పెషల్ కేటగిరీ అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ను ఈ నెల 25, 26 తేదిల్లో నిర్వహిస్తారు. కౌన్సెలింగ్కి అర్హుల వారి జాబితాను 30న ప్రకటిస్తారు. ఈ నెల 31, ఆగస్టు 1 తేదీల్లో వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. ఆగస్టు 2న వెబ్ ఆప్షన్లను ఎడిట్ సౌకర్యం కల్పించారు. మొదటి విడత సీట్ల కేటాయింపు ఆగస్టు 4న చేపట్టనున్నారు. సీట్లు పొందిన అభ్యర్థులు ట్యూషన్ ఫీజు చెల్లించి, ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఆగస్టు 5 నుంచి 8 వరకు కాలేజీల్లో రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. 11 నుంచి క్లాసులను ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు.

TG PECET-2025

# చైనాలో అల్జీమర్స్ సర్జరీపై నిషేధం

**చైనాలో జూలై 12** జ్ఞాపకశక్తి తగ్గిపోవడం, ఆలోచనలలో గందరగోళం, రోజువారీ పనుల నిర్వహణలో సమస్యలు.. ఇవే ఆల్జీమర్స్ వ్యాధి లక్షణాలు. ఇది మానసిక నాడీ వ్యవస్థ క్రమంగా క్షీణించే రోగం. ప్రస్తుతానికి దీనికి శాశ్వత పరిష్కారం లేదు. కొన్ని మందులు మాత్రమే తాత్కాలిక ఉపశమనం ఇస్తాయి.చైనాలో ఇటీవలి కాలంలో ఎల్వీఏ సర్జరీ అనే పద్ధతి ఆల్జీమర్స్ చికిత్సగా బాగా ప్రాచుర్యం పొందింది. లింఫాటిక్ వేనస్ అనస్టోమోసిస్ పేరుతో ఈ సర్జరీని ప్రైవేటు ఆసుపత్రులు విస్తృతంగా వినియోగించాయి. అయితే దీనిపై జాతీయ ఆరోగ్య కమిషన్ తాజాగా నిషేధం విధించింది. సురక్షతపై ఆధారాలు లేవు - కమిషన్ హెచ్చరిక ఈ చికిత్స సురక్షితమా, సమర్థవంతమా అన్నది నిర్ధారించడానికి సరైన ఆధారాలు లేవని అధికారులు తేల్చారు. అందుకే అన్ని రాష్ట్రాల్లో ఉన్న వైద్యాధికారులకు ఎల్వీఏ చికిత్సను తక్షణం నిలిపేయాలంటూ ఆదేశాలు జారీ చేశారు.2019లో మొదలైన ఈ చికిత్సకు నాలుగేళ్లలో 382 ఆసుపత్రులు అనుసరించాయి. ఝెజియాంగ్ రాష్ట్రంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రి దీనికి బీజం వేసింది. ఓ మైక్రోసర్జరీ నిపుణుడు మొదటిసారిగా ఇది ప్రవేశపెట్టాడు. ఆ తరువాత ప్రతి రాష్ట్రంలో దీన్ని అమలు చేశారు. వైరల్ అభిప్రాయాలు - నిపుణుల ఆందోళన 6080 శాతం రోగులకు ఇది పనిచేస్తుందని కొందరు వైద్యులు తెలిపారు. వారి అభిప్రాయాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. కానీ అదే సమయంలో పలు వైద్య నిపుణులు దీని భద్రతపై గంభీర ఆందోళన వ్యక్తం చేశారు. ఇది అధికారుల దృష్టికి వెళ్లి చర్యలకు దారితీసింది.ఇలాంటి వైద్య పద్ధతులు



ప్రజల ఆశలు రెప్పపాటు కాలంలో పెంచినా, శాస్త్రీయ ఆధారాలు లేకుండా అమలు చేస్తే ప్రమాదమే. చైనా ఈ చర్య ద్వారా ప్రపంచానికి ఒక సూచన ఇచ్చినట్లయింది.

# పవన్ కల్యాణ్ పవర్ ఫుల్ పోస్టర్ విడుదల

**జూలై 12** పవన్ కల్యాణ్ అభిమానులకు గుడ్ న్యూస్ వచ్చే సింది. ఓజీ చిత్ర షూటింగ్ పూర్తయిందని చిత్ర నిర్మాణ సంస్థ దీజుజు ఎంటర్‌టైన్‌మెంట్ అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా విడు దలైన పవన్ లేటెస్ట్ పోస్టర్ అభిమానుల్లో ఎగ్జైట్మెంట్ మరింత పెంచింది. "సినిమా షూటింగ్ పూర్తయింది, ఇప్పుడు థియేటర్ల వంతు. ఓజీ ఆశ్చర్యపరు స్తుంది" అంటూ మేకర్స్ సోషల్ మీడియా ద్వారా మాస్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ ట్వీట్‌తో అభిమానుల్లో భారీగా హైప్ క్రియేట్ అయ్యింది. గ్యాంగ్‌స్టర్ రోల్‌లో పవన్ - ముంబై నేపథ్య కథ దర్శకుడు సుజీత్ తెరకెక్కిస్తున్న ఈ గ్యాంగ్‌స్టర్ డ్రామా ముంబై బ్యాక్‌డ్రాప్‌లో సాగుతుంది. పవన్ కల్యాణ్ ఇందులో ఇంటెన్స్ గ్యాంగ్ స్టర్ పాత్రలో కనిపించబోతున్నారు. పోస్టర్‌లో ఆయన లుక్ మాస్ ఫ్యాన్స్‌కు ఫుల్‌కిక్ ఇచ్చింది. ఈ చిత్రంలో పవన్ సరసన ప్రియాంక మోహన్ కథానాయికగా నటిస్తున్నారు. బాలీవుడ్ యాక్టర్ ఇమ్రాన్ హష్మీ విలన్‌గా తెలుగు తెరపైకి అడుగుపెడు తున్నారు. ఇది సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా మారింది. బలమైన సపోర్టింగ్ కాస్ట్ ప్రఖ్యాత నటులు ప్రకాశ్ రాజ్, అర్జున్ దాస్, శ్రీయా రెడ్డి కీలక పాత్రల్లో కనిపించ నున్నారు. సంగీతం తమన్ అందిస్తుండగా, సిని మాటోగ్రఫీకి రవి కె చంద్రన్, ఎడిటింగ్‌కి నవీన్ నూలి బాధ్యతలు చేపట్టారు. ఓజీ చిత్రాన్ని సెప్టెంబర్ 25న వరల్డ్ వైడ్ థియేటర్లలో విడుదల చేయనున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన ఫస్ట్ గ్లింప్స్, పోస్టర్లు సినిమాపై అంచనాలను అమాంతం పెంచేశాయి. రాజకీయంగా బిజీగా ఉన్న పవన్, సినిమా పట్ల కూడా అదే డెడికేషన్‌తో ముందుకు వెళ్తున్నాడు. ఫ్యాన్స్‌కు ఇది గ్యారంటీ పండుగే.



# పాక్ నటి హుమైరా మృత్యువుపై కొత్త విషయాలు

**పాకిస్థాన్ నట, జూలై 12** తొమ్మిది నెలల తర్వాత బయటపడ్డ హుమైరా మృతదేహం పాకిస్థాన్ నటి, మోడల్ హుమైరా అస్ఘర్ అలీ గతంలో నిందలు లేకుండా చని పోయినట్టు అనిపించినా, తొమ్మిది నెలల తరు వాత ఆమె మృతదేహం బయటపడటం దేశ వ్యాప్తంగా సంచలనం రేపింది. పోలీసులు ఆమె మృతదేహాన్ని పూర్తిగా కుళ్లిపోయిన స్థితిలో స్వాధీనం చేసుకున్నారు. అవయవాలు గుర్తిం చలే నంత దారుణ పరిస్థితి. పోస్టుమార్టం నివేదిక ప్రకారం: ముఖం పూర్తిగా గుర్తుపట్టలేనంత మారిపోయింది. ముఖ్య అవయవాలు పూర్తిగా కుళ్లిపోయి గుర్తించలేని స్థితిలో ఉన్నాయి. కండ రాల కణ జాలం పూర్తిగా నశించిపోయింది ఎముకలు తక్కువ ఒత్తిడికే విరిగిపోతున్నాయి, మెదడు పదార్థం పూర్తిగా కుళ్లిపోయింది అంతర్గత అవయ వాలు నల్లగా మారిపోయాయి, కీళ్లలో మృదు లాస్థి కనిపించలేదు ఎముకల్లో పగుళ్ల మాత్రం లేవు. శరీర అవశేషాల్లో పురుగుల గుర్తింపు పురుగులు కూడా గుర్తించారు - జుట్టులో గోధు మరంగు పురుగులు ఉన్నట్టు తెలిపారు తెల్లని పురుగులు మాత్రం కనిపించలేదు. శరీరం పూర్తిగా కుళ్లిపోయిన కారణంగా మరణానికి గల నిజమైన కారణం ఇప్పటికీ స్పష్టంగా తెలియలేదు. మరిన్ని పరీక్షలు సాగుతున్నాయి. శరీరం పూర్తిగా కుళ్లిపోయిన కారణంగా మరణానికి గల ని జ మైన కారణం ఇప్పటికీ స్పష్టంగా తెలియలేదు.శరీరం పూర్తిగా కుళ్లిపోయిన కారణంగా మరణానికి గల నిజమైన కారణం ఇప్పటికీ స్పష్టంగా తెలియలేదు. మరిన్ని పరీక్షలు సాగుతున్నాయి. డీఎన్ఏ పరీక్షలు: టాక్సికాలజీ విశ్లేషణ, ఇవి పూర్తయిన తరువాతే ఆమె మరణానికి గల ఖచ్చితమైన కారణం వెల్లడవుతుందని నిపుణులు తెలిపారు. ఆమె జుట్టులో గోధుమరంగు పురుగులు ఉన్నాయి. తెల్లని పురుగులు మాత్రం కనిపించలేదు.



# అరుణాచల గిరి ప్రదక్షిణలో విషాదం

**తమిళనాడులోని, జూలై 12** తిరువణ్ణామలైలో అరుణాచలేశ్వరస్వామి గిరి ప్రదక్షిణకు వెళ్లిన యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన భక్తుడు విషాదకరం గాహత్యకు గురయ్యాడు. సౌందరాపురం గ్రామానికి చెందిన విద్యాసాగర్ అనే 32 ఏళ్ల యువకుడు భక్తిశ్రద్ధలతో గిరి ప్రదక్షిణ చేస్తున్న సమయంలో ద్విచక్రవాహనంపై వచ్చిన ఇద్దరు యువకులు అతనిపై దాడికి పాల్పడ్డారు. తీవ్ర గొడవ.. కత్తితో దాడి ప్రదక్షిణ చేస్తుండగా ఇద్దరు యువకులు ద్విచక్రవాహనంతో వచ్చి విద్యా సాగర్‌ను ఢీకొట్టారు.దాడి ప్రదక్షిణ చేస్తుండగా ఇద్దరు యువకులు ద్విచక్రవాహనంతో వచ్చి విద్యా సాగర్‌ను ఢీకొట్టారు. కింద పడిన విద్యా సాగర్ వారితో వాగ్వాదానికి దిగాడు. దాంతో ఆగ్రహించిన యువకులు తమ వద్ద ఉన్న కత్తి తో విద్యాసాగర్‌పై విచక్షణలేని దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన విద్యాసాగర్‌ను అక్కడే ఉన్న ఇతర భక్తులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినా, చికిత్స పొందుతూ ఆయన మృతి చెందాడు. భక్తులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినా, చికిత్స పొందుతూ ఆయన మృతి చెందాడు. నిందితుల అరెస్ట్ - కేసు దర్యాప్తు ఈ ఘటనపై వెంటనే కేసు నమోదు చేసిన తిరువణ్ణామలై పోలీసులు, నిందితులైన గుగనేశ్వరన్, తమిళరసన్‌లను గుర్తించి అరెస్ట్ చేశారు. ఈ హత్యతో భక్తుల్లో భయాందోళనలు నెలకొన్నాయి. గిరి ప్రదక్షిణ వంటి పవిత్ర యాత్రలో ఇలాంటి ఘటనలు జరగడం పట్లక్తులలో తీవ్ర ఆవేదన వ్యక్తమవుతోంది. పోలీసులదర్యాప్తు కొనసాగుతోంది.

# సంబరాలకు దూరంగా ఉంటానన్న బుమ్రా..

**జూలై 12** ఇండియా వర్సెస్ ఇంగ్లాండ్ జట్ల మధ్య జరుగుతున్న మూడో టెస్ట్ మ్యాచ్‌లో భారత స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా తన అద్భుతమైన బౌలింగ్‌తో, మ్యాచ్‌ను ఇండియా ఆధీనంలోకి తీసుకొచ్చాడు. లార్డ్స్ వేదికగా జరిగిన ఈ టెస్టులో బుమ్రా తొలి ఇన్నింగ్స్‌లో 74 పరుగులిచ్చి 5 కీలక వికెట్లు పడగొట్టాడు, తద్వారా హానర్స్ బోర్డు"పై తన పేరు లిఖించించుకున్నాడు. ఇది లార్డ్స్‌లో ప్రతి బౌలర్ కలలు కంటారు.ఇంగ్లాండ్ ఇన్నింగ్స్‌ను కట్టడి చేయడంలో బుమ్రా పాత్ర కీలకంగా మారింది.పెద్దగా సంబరాలు చేసుకోకపోవడం అందరినీ ఆశ్చర్యపరిచింది. బుమ్రా బౌలింగ్ ప్రదర్శన ఎంతగా ప్రశంసలు అందుకుందో, అతని నిశ్శబ్ద ప్రతిస్పందన కూడా అభిమానుల్లో అంతగా చర్చనీయాంశమైంది. జస్ప్రీత్ బుమ్రా మూడో టెస్టులోని తొలి ఇన్నింగ్స్‌లో 74 పరుగులు ఇచ్చి 5 వికెట్లు పడగొట్టడం ఇంగ్లాండ్ ఆలౌట్ అయ్యేందుకు సహాయపడింది. ప్రపంచ నంబర్ వన్ టెస్ట్ బౌలర్ మరోసారి తాను భారత్ తరఫున ఆడిన అత్యుత్తమ బౌలర్లలో ఒకడని నిరూపించాడు. అత్యధిక వికెట్లు ఇంగ్లండ్‌లో టెస్టుల్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో కపిల్ దేవ్‌ను అధిగమించాడు. భారత్ తరఫున ఇంగ్లండ్‌లో ఆడిన 13 టెస్ట్ మ్యాచ్‌ల లో కపిల్ దేవ్ 43 వికెట్లు పడగొట్టాడు. ఇప్పుడు మూడు వికెట్లు తీసి 47 వికెట్లతో కపిల్ దేవ్ ను అధిగమించాడు. అంతే కాకుండా బుమ్రా కెరీర్‌లో లార్డ్స్‌లోని ప్రసిద్ధ"హానర్స్ బోర్డులో పేరు నమోదు చేసుకోవడం ఇదే తొలిసారి. ఐదు వికెట్ల ప్రదర్శన తర్వాత బుమ్రా ఎటువంటి సంబరాలు చేసుకోలేదు. అసలు అలా ఎందుకు ఉన్నాడని విషయంపై ప్రెస్ కాన్ఫరెన్స్ లో బుమ్రా స్పష్టతనిచ్చాడు. దీనికి కారణం అలసట అంటూ చెప్పుకొచ్చాడు. నిజం చెప్పాలంటే నేను బాగా అలసిపోయాను. అక్కడ సంబరాలు చేసుకోవడానికి ఏమీ లేదు. మైదానంలో చాలా సమయంపాటు బౌలింగ్ చేసి శారీరకంగా అలసిపోయా. ఎగిరి గంతులు వేసేందుకు నేనేమీ 2122 ఏళ్ల కుర్రాడిని కాదు. చారిత్రాత్మక సాధారణంగానే నేను అలా చేయడానికి ఇష్టపడను. నా ఐదు వికెట్ల ప్రదర్శనపై ఆనందంగా ఉన్నా. ప్రపంచ నంబర్ వన్ టెస్ట్ బౌలర్ మరోసారి తాను భారత్ తరఫున ఆడిన అత్యుత్తమ బౌలర్లలో ఒకడని నిరూపించాడు. అత్యధిక వికెట్లు ఇంగ్లండ్‌లో టెస్టుల్లో అత్య ధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో కపిల్ దేవ్‌ను అధిగమిం చాడు. భారత్ తరఫున ఇంగ్లండ్‌లో ఆడిన 13 టెస్ట్ మ్యాచ్‌ల లో కపిల్ దేవ్ 43 వికెట్లు పడగొట్టాడు. ఇప్పుడు మూడు వికెట్లు తీసి 47 వికెట్లతో కపిల్ దేవ్ ను అధిగమించాడు. అంతే కాకుండా బుమ్రా కెరీర్‌లో లార్డ్స్‌లోని ప్రసిద్ధ హానర్స్ బోర్డులో పేరు నమోదు చేసుకోవడం ఇదే తొలిసారి. ఐదు వికెట్ల ప్రదర్శన తర్వాత బుమ్రా ఎటువంటి సంబరాలు చేసుకోలేదు.ఆ తర్వాత మళ్లీ బౌలింగ్ చేసేందుకు వెళ్లిపోయా. జట్టు తోడ్పడినందుకు సంతోషంగా ఉంది." అని బుమ్రా తెలిపాడు. చారిత్రాత్మక లార్డ్స్ మైదానం లో 18 ఓవర్లు వేసిన జస్ప్రీత్ బుమ్రా ఒక వికెట్ మాత్రమే తీయగా రెండో రోజు 9 ఓవర్లు వేసి 4 వికెట్లు పడగొట్టాడు. టెస్టుల్లో ఇది బుమ్రాకు 15వ 5 వికెట్ల ప్రదర్శన. విదేశాల్లో ఇది 12వ సారి.అండర్సన్‌టెండూల్కర్ సిరీస్ లో భాగంగా 11తో సమంగా ఉన్న భారత్, ఇంగ్లాండ్ జట్లు హోరాహోరీగా తలపడుతున్నాయి. తొలి ఇన్నింగ్స్ లో ఇంగ్లాండ్ 387 పరుగులకు ఆలౌటైంది. క్రీజు జస్ప్రీత్ బుమ్రా సిరీస్ లో రెండో 5 వికెట్ల ప్రదర్శన చేశాడు. జో రూట్(104) శతకం పూర్తి చేయగా.. జేమీ స్మిత్(51), బ్రైడన్ కార్స్(56) హాఫ్ సెంచరీలతో జట్టు మంచి స్కోరును అందించారు. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన టీమిండియా రెండోరోజు ఆట చివరికి 145/3తో నిలిచింది. కేఎల్ రాహుల్(53), రిషబ్ పంత్(19) క్రీజులో ఉన్నారు. ఓపెనర్ యశస్వి జైస్వాల్(13) త్వరగా ఔటైనప్పటికీ కేఎల్ రాహుల్ తన 53 పరుగుల ఇన్నింగ్స్ తో నాటౌట్‌గా నిలిచాడు.




# భారీగా పెరుగుతున్న వెండి ధరలు



**జూలై 12, శుక్రవారం భారతదేశంలో** వెండి ధరలు సరికొత్త గరిష్టాన్ని నమోదు చేశాయి. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ లో వెండి ఫ్యూ చర్స్ ధర కిలోకు రూ. 1,10,000కు మించి ట్రేడవుతోంది. స్పాట్ మార్కెట్ వెండి గ్రామ్ ధర రూ.109.90 వద్ద ఉండగా, కిలో ధర రూ. 1,09,900కు చేరుకుంది. ఇది దేశవ్యాప్తంగా పెట్టుబడిదారులలో వెండిపై పెట్టుబడి ఆసక్తి పెరిగిన సూచనగా చెప్పుకోవచ్చు. ఇక అంతర్జాతీయంగా కూడా వెండి ధరలు పెరిగాయి. ప్రపంచ మార్కెట్లలో వెండి 0.4 పెరిగి ఔన్సుకు 37.17 డాలర్లకి చేరుకుంది. పెట్టుబడిదారులు సురక్షిత పెట్టుబడుల వైపు మొగ్గు చూపడంతో వెండి బంగారం వంటి విలువైన లోహాలకు డిమాండ్ పెరిగింది. దిగుమతి సుంకాలు, వడ్డీ రేట్లు తగ్గించే అవకాశం ప్రపంచ వ్యాప్తంగా పెరిగిన రాజకీయ ఉద్రిక్తల నేపథ్యంలో భద్రత కోసం పెట్టుబడిదారుల తపనపడుతున్నారు. అమెరికా అధ్యక్షుడు దిగుమతి సుంకాలు, వడ్డీ రేట్లు తగ్గించే అవకాశం ఉందన్న ఊహాగానాలు బలంగా వినిపిస్తున్నాయి. దీంతో ద్రవ్యోల్బణ భయాలు పెరిగి పెట్టుబడిదారులు వెండి వైపు మళ్లుతున్నారు. ఇక డాలర్‌తో పోలిస్తే రూపాయి బలహీనపడటం భారత మార్కెట్‌లో వెండి ధరలను మరింతగా పెంచుతోంది. ప్రపంచ మార్కెట్ ధరలు పెరగడం, వ్యాపార ఉద్రిక్తతలు.. భవిష్యత్తు ఆర్థిక అస్థిరతలు వెండి ధరల పెరుగుదలకి దోహదపడుతున్నాయి. జూన్ 12 శనివారం దేశంలో వెండి ధరలను చూస్తూ.. గ్రాము 4రూపాయలు పెరిగి 125 రూపాయలకు చేరుకుంది. కిలో వెండి ఇప్పుడు రూ. 1,25,000 పలుకుతోంది. ఏకంగా 4 వేల రూపాయలు పెరిగింది. లీడిశ్రీ వెండి ఫ్యూచర్స్‌కి మద్దతు స్థాయి కిలోకు రూ. 1,08,480గా ఉండగా, నిరోధక స్థాయి రూ. 1,10,700గా గుర్తించబడింది. ఈ స్థాయిలు మార్కెట్‌లో కీలకమైన గరిష్ఠ/కనిష్ఠ స్థాయిలుగా పరిగణించబడతాయి. మార్కెట్ విశ్లేషకులు ధ్రువీకరిస్తున్నట్లు, ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో వెండి ధరలు రూ. 1,12,000 వరకు కూడా చేరే అవకాశం ఉంది. వెండి ధరలు మరింత పెరిగే అవకాశం


మెహతా ఈక్విటీస్ వైస్ ప్రెసిడెంట్ రాహుల్ కలాంత్రి మాట్లాడుతూ, స్వల్పకాలికంగా మార్కెట్‌లు అస్థిరంగా ఉండే అవకాశం ఉంది. కానీ వెండి ధరలు మరింత పెరిగే అవకాశాన్ని కొట్టిపారేయలేం అని అన్నారు. మరోవైపు ఇండియా బులియన్ జ్యువెలర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ అక్ష కాంబోజ్ మాట్లాడుతూ.. వెండి సురక్షిత పెట్టుబడిగా మళ్లీ ప్రజాదరణ పొందుతోందని స్పష్టం చేశారు.

# భారీ బడ్జెట్ తో సినిమాకు సిద్ధపడుతున్న డైరెక్టర్ శంకర్

**శంకర్, జూలై 12,** అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించిన ఇండియన్ 2 (భారతీయుడు 2) కమల్ హాసన్‌తో పాటు, గేమ్ ఛేంజర్ రామ్ చరణ్‌తో రూపొందిన ఈ రెండు చిత్రాలు భారీ అంచనాల నడుమ విడుదలై మిశ్రమ స్పందనకు గురయ్యాయి. కథనంలో లోపాలు, స్క్రీన్ ప్లే మీద నిరాశతో ఈ చిత్రాలు ప్రేక్షకులను పూర్తిగా ఆకట్టుకోలేకపోయాయి. ప్రత్యేకంగా శంకర్‌కు గుర్తింపు తీసుకువచ్చిన టెక్నికల్ మ్యాజిక్" కొత్తగా కనిపించకపోవడం అభిమానులను ఆలోచింపజేసింది. ఈ సినిమాల ఫెయిల్యూర్స్ కారణంగా ఆయన విమర్శలు ఎదుర్కొంటున్నారు. తాజాగా ఆయన తన తదుపరి ప్రాజెక్ట్ ను ప్రకటించారు. వేల్పారి – మరో డ్రీమ్ ప్రాజెక్ట్‌కు శ్రీకారం ఓ కార్యక్రమంలో శంకర్ మాట్లాడుతూ ఒకప్పుడు తన డ్రీమ్ ప్రాజెక్ట్ రోబో అని చెప్పారు. ఇప్పుడు వేల్పారి తన డ్రీమ్ ప్రాజెక్ట్ అని తెలిపారు. ఈ సినిమాల ఫెయిల్యూర్స్ కారణంగా ఆయన విమర్శలు ఎదుర్కొంటున్నారు. తాజాగా ఆ యన తన తదుపరి ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. వేల్పారి – మరో డ్రీమ్ ప్రాజెక్ట్‌కు శ్రీకారం ఓ కార్యక్రమంలో శంకర్ మాట్లాడుతూ ఒకప్పుడు తన డ్రీమ్ భారీ బడ్జెట్ తో ఈ సినిమా రానుందని ఇప్పటి వరకు చేసిన అతిపెద్ద చిత్రాల్లో ఇది ఒకటి అవుతుందని చెప్పారు. ఈ సినిమాకు భారీ స్థాయిలో కాస్ట్యూమ్స్, టెక్నాలజీ, ఆర్ట్ డిజైన్స్ అవసరమవుతాయని తెలిపారు. హాలీవుడ్ స్థాయి టెక్నాలజీ – గేమ్ ఆఫ్ థ్రోన్స్, అవతార్ స్థాయిలో అవతార్, గేమ్ ఆఫ్ థ్రోన్స్ వంటి చిత్రాలకు ఉపయోగించిన సాంకేతికతను పరిచయం చేయనున్నారు. ప్రపంచమంతా దీన్ని గుర్తిస్తుందని తన కల త్వరలోనే నిజం కావాలని కోరుకుంటున్నానని చెప్పారు.



# యూట్యూబ్ క్రియేటర్లకు భారీ షాక్..



యూట్యూబ్ నుంచి కీలక అప్ డేట్ వచ్చింది. జూలై 15 నుంచి యూట్యూబ్ కొత్త రూల్స్ అమల్లోకి వస్తాయని యూట్యూబ్ కంపెనీ స్పష్టం చేసింది. కాగా చాలా కాలంగా తీవ్రమైన సమ స్యను ఎదుర్కొంటోంది. సహాయంతో సృష్టించబడిన నాణ్యత లేని కంటెంట్, స్పామ్ వీడియోలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టోంది. ఈ వీడియోలు ప్లాట్‌ఫామ్ నాణ్యతను తగ్గించడమే కాకుండా.. ఒరిజినల్ సృష్టికర్తల ఆదాయాలను కూడా ప్రభావితం చేస్తున్నాయి. ఇప్పుడు అటువంటి కంటెంట్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. తాజా రూల్స్ ప్రకారం.. సృజనాత్మక, ఒరిజినల్ కంటెంట్‌ను మాత్రమే ఇక నుంచి ప్రోత్సహించాలని యూట్యూబ్ లక్ష్యంగా పెట్టుకుంది. దీంతో రిపీట్ కంటెంట్ లేదా వీడియోలకు ఆదాయం ఉండదని కంపెనీ స్పష్టం చేసింది.ఈ మేరకు జూలై 15, 2025 నుండి ఈ కొత్త నియమాలను అమలు చేయబోతోంది, భాగస్వామి ప్రోగ్రామ్ ని మారుస్తుంది. రీయూజ్డ్ కంటెంట్‌ను తొలగించడం పైనా ప్రధానంగా కంపెనీ ఫోకస్ చేసింది. యూట్యూబ్ అధికారిక సపోర్ట్ పేజీలో తెలిపిన వివరాల ప్రకారం ఒరిజినల్ కంటెంట్‌ను ప్రోత్సహించే ఛానెల్స్ మాత్రమే ఇకపై మానిటైజ్ అవుతాయని తెలిపింది. లో స్లాప్ అనే కొత్త సమస్య జనరేటివ్ సాధనాల వినియో గం పెరగడంవల్ల లో స్లాప్ అనే కొత్త సమస్య ఏర్పడింది. వాయిస్‌ఓవర్‌లు, స్టాక్ ఫుటేజ్ లేదా ఇప్పటికే ఉన్న క్లిప్‌లను మాత్రమే ఉపయోగించే వీడియోలు వేగంగా వ్యాప్తి చెందుతున్నాయి. దీంతో ఈ వీడియోలలో కొన్ని మిలియన్ల వీక్షణలను వాటికి వాస్తవికత లేదా మానవ సృజనాత్మకత లేవు. ఇప్పుడు ఈ వీడియోలకు చెక్ పెట్టబోతోంది. ఈ నేపథ్యం లోనే కంటెంట్ క్రియేటర్లు తాము క్రియే ట్ చేసే వీడియోల్లో అత్యుత్తమ నాణ్యతతో పాటుగా సృజనా త్మకతను కాపాడుకోవాలని యూట్యూబ్ సూచిస్తోంది. నిజమైన కంటెంట్ క్రియే టర్లను రక్షించడం, ప్లాట్‌ఫామ్ దుర్వినియోగాన్ని తగ్గించడమే లక్ష్యంగా యూట్యూబ్ కీలకమైన నిర్ణయం తీసుకుంది.

# ఫాస్టాగ్‌ను కరెక్ట్‌గా వాడని వాహనదారులపై కఠిన చర్యలు.. కేంద్రం

**జూలై 12, లూజ్ ఫాస్టాగ్** దేవారికి కేంద్రం షాక్ ఇచ్చింది. ఇకపై ఆ ఫాస్టాగ్ ఉపయోగించే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు సిద్ధమైంది. లూజ్ ఫాస్టాగ్స్ వల్ల టోల్ గేట్ల దగ్గర రద్దీ పెరుగుతుండడంతో కేంద్రం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. లూజ్ ఫాస్టాగ్‌లను వాడేవారిని గుర్తించి తమకు సమాచారం ఇవ్వాలని టోల్ వసూల్ సంస్థలను ఆదేశించింది. కీలక నిర్ణయం నేషనల్ హైవేలపై ప్రయాణించాలంటే టోల్ ఫీజు కట్టాల్సిందే. టోల్ ఫీజ్ కట్టకుండా జర్నీ చేయడం కష్టం. అయితే గతంలో టోల్ గేట్ల వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో కేంద్రం ఫాస్టాగ్ ఆప్షన్ తీసుకొచ్చింది. ఫాస్టాగ్ ఉంటే చాలు.. టోల్ గేట్ల దగ్గర ఎక్కువసేపు ఆగాల్సిన అవసరం లేకుండా రయ్ మని వెళ్లొచ్చు. ఆ తర్వాత ఫాస్టాగ్ స్కీమ్‌లో కేంద్రం ఎన్నో మార్పులు చేసింది. ఈ క్రమంలో ఇప్పుడు మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఫాస్టాగ్‌ను కరెక్ట్‌గా వాడని వాహనదారులపై కఠిన చర్యలు తీసుకునేందుకు సిద్ధమైంది. కొంతమంది వాహనదారులు ఫాస్టాగ్ లను వాహనాలపై అతికించడం లేదు. టోల్ గేట్స్ వచ్చినప్పుడు లోపలి నుంచి తీసి చూపిస్తున్నారు. దీనివల్ల రద్దీ పెరుగుతుందనే ఫిర్యాదులు అందడంతో కేంద్రం చర్యలు చేపట్టింది. లూజ్ ఫాస్టాగ్‌లను ఇకపై బ్లాక్ లిస్ట్‌లో పెట్టనుంది. అక్రమాలకు చెక్ పెట్టేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఫాస్టాగ్‌ను బ్లాక్ లిస్ట్ లూజ్ ఫాస్టాగ్‌లను వాడేవారిని గుర్తించి తమకు సమాచారం ఇవ్వాలని టోల్ వసూల్ సంస్థలకు కేంద్రం స్పష్టం చేసింది. ఈ వివరాల ఆధారంగా కేంద్రం వారి ఫాస్టాగ్‌ను బ్లాక్ లిస్ట్‌లో పెడుతుంది. అంతేకాకుండా విండ్ షీల్డ్‌పై ఫాస్టాగ్ అతికించని వాహనాల నుంచి డబుల్ టోల్ వసూల్ చేయనుంది. విండ్‌షీల్డ్‌పై ఫాస్టాగ్ పెట్టకపోతే స్కానింగ్ సమస్యలు వస్తున్నాయని.. దీనివల్ల టోల్ గేట్ల వద్ద రద్దీ పెరిగి ఇతర ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని కేంద్రం తెలిపింది. దీనికి చెక్ పెట్టేందుకే లూజ్ ఫాస్టాగ్‌ల పట్ల కఠినంగా వ్యవహరించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. దీని వల్ల ప్రయాణికుల టైమ్ కూడా సేవ్ అవుతుందని చెప్పింది. అంతేకాకుండా త్వరలో అందుబాటులోకి రానున్న ఆన్యువల్ పాస్ వ్యవస్థ, మల్టీలేన్ ఫ్రీ ఫ్లో టోలింగ్ వంటి స్కీమ్స్ దృష్ట్యా ఫాస్టాగ్ ప్రామాణికత, వ్యవస్థపై నమ్మకం పెంచడానికి ఈ నిర్ణయం ఉపయోగపడుతుందని అభిప్రాయపడింది. ఏదిఏమైనా నిబంధనలు ఉల్లంఘించే వారిని ఇకపై సహించేది లేదని కేంద్రం స్పష్టం చేసింది.




# బాయ్స్ హాస్టల్లో యువతిపై అత్యాచారం

**కోల్‌కతాలో, జూలై 12,**పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో దేశవ్యాప్తంగా దృష్టిని ఆకర్షించేలా ఓ దారుణ ఘటన చోటు చేసుకుంది. ఇది ఉత్తమ విద్యాసంస్థగా పేరొందిన ఐఐఎమ్ కోల్‌కతా లో జరిగిన అవాంఛనీయ సంఘటన. అకడమిక్ ప్రతిష్ఠకు నిదర్శనంగా నిలిచే ఈ విద్యాసంస్థలో అబద్ధాల వలలోకి వెళ్లిన యువతి, తీవ్ర మానసిక మరియు శారీరక హింసను అను భవించాల్సి వచ్చింది. పరిచయం నుంచి దుర్వి నియోగం వరకు: ఐఐఎమ్‌లో ఫస్ట్ ఇయర్ చదువుతోన్న యువతికి, యువతికి సెకండ్ ఇయర్ చదివే యువకుడితో సోషల్ మీడియా ద్వారా పరిచయం అయింది. ఇద్దరూ తరచుగా చాటింగ్, ఫోన్లు చేసుకునేవారు. గత కొంత కాలంనుంచి ఆ యువతికి తోటి విద్యార్థినితో గొడవలు జరుగుతున్నాయి. నమ్మకాన్ని వాడుకున్న యువకుడు: శుక్రవారం రాత్రి యువతి సెకండ్ ఇయర్ యువకుడికి ఫోన్ చేసింది. విషయం చెప్పి ఏం చేయాలో సలహా అడిగింది. ఈ విషయం గురించి చర్చిద్దాం మా హాస్టల్‌కు వచ్చేయ్‌అని అన్నాడు. అమె అతడ్ని గుడ్డిగా నమ్మింది. మరో స్నేహితురాలిని వెంట బెట్టుకుని అక్కడికి వెళ్లింది. ఒంటరిగా మాట్లాడదాం అని చెప్పి ఆ యువకుడు ఆమెను తన గదిలోకి తీసుకెళ్లాడు. లోపలికి వెళ్లిన తర్వాత తినడానికి తిండి, తాగడానికి కూల్ డ్రింక్స్ ఇచ్చాడు. అతడు పెట్టిన ఆహారం తినగానే ఆమె స్పృహ కోల్పోయింది. తర్వాత అతడు ఆమెపై అత్యాచారం చేశాడు. ఈ విషయం బయటకు చెబితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరిం చాడు. యువతి అతడి బెదిరింపులకు భయపడ లేదు. అక్కడినుంచి తప్పించుకుని పోలీస్ స్టేషన్ కు వెళ్లింది. అతడిపై పోలీసులకు ఫిర్యాదు చేసిం ది. పోలీసుల తక్షణ స్పందన: బాధితురాలి ఫిర్యా దు మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అదే రోజు రాత్రి ఐఐఎమ్ హాస్టల్‌లో అతడ్ని అదుపు లోకి తీసుకున్నారు. అతడ్ని విచారిస్తున్నారు. బా ధిత యువతికి వైద్య పరీక్షలు నిర్వహించారు. దర్యాప్తు కొనసాగిస్తున్నారు. పోలీసులు ఈ కేసును అత్యంత జాగ్రత్తగా పరిశీలిస్తూ విచారణను కొనసాగిస్తున్నారు.



# పోలీసులు ఆర్‌సీబీ దుర్ఘటనకు కారణమని తేల్చిచెప్పిన జ్యుడీషియల్ కమిషన్

**వివరాల నివేదిక గత నెల జూన్ 4వ తేదీన బెంగళూరులో** చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటనలో 11 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయిన విషాద ఘట నపై స్పందనలు వస్తూనే ఉన్నాయి. ఈ ఘటన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయోత్సవాల సందర్భంగా చిన్నస్వామి స్టేడియం వద్ద చోటుచే సుకోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో పదవీ విరమణ పొందిన న్యాయ మూర్తి జాన్ మైఖేల్ డికున్హా నేతృత్వంలో ఏర్పా టు చేసిన ఏకసభ్య న్యాయ విచారణ కమిటీ తన వివరాల నివేదికను ప్రభుత్వం కు సమర్పించింది. నివేదికలో ఈ ఘటనకు పాల్పడిన బాధ్యులపై స్పష్టమైన వ్యాఖ్యలు చేశారు.ఈ దుర్ఘటనకు కర్ణా టక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ (కేఎస్‌సీఏ), రాయ ల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ), పోలీసుల నిర్లక్ష్యమే కారణమని స్పష్టం చేసింది. చిన్న స్వామి స్టేడియం వద్ద జరిగిన దుర్ఘటనలో మొ త్తంగా 11 మంది ప్రాణాలు కోల్పోయారు. 50 మందికి పైగా ప్రజలు తీవ్రంగా గాయ పడ్డారు. ఈక్రమంలోనే కర్ణాటక సర్కారు జ్యుడీషి యల్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. జాయింట్ కమిషనర్ విచారణలో భాగంగా ఘటనతో సంబంధం ఉన్నప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిం చింది. పలు వురు ప్రత్యక్ష సాక్షులు, క్రికెట్ సంఘం అధికా రులు, పోలీస్ అధికారుల వాంగ్మూలాలు రికార్డు చేసింది. అలాగే స్టేడియం లోపల మొత్తంగా 79 మంది పోలీసులు మాత్రమే ఉన్నారని, ఇక బయ లు ఎవరూ లేరని పేర్కొంది. ఘటనా స్థలం వద్ద అంబులెన్సులు కూడా లేవని, పోలీసుల యం త్రాంగం పూర్తిగా విఫలం అయింది చెప్పింది. అలాగే ఘటన జరిగిన తర్వాత సాయంత్రం 4 గంటల సమయంలోనే జాయింట్ కమిషనర్ వచ్చారని, 5.30 గంటల తర్వాతే పోలీసు కమిష నర్‌కు ఈ విషయంపై సమాచారం ఇచ్చారని వెల్ల డించింది. అలాగే న్యాయ కమిటీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు సమర్పించిన ఈ నివేదికలో.. తొక్కిసలాటకు దారితీసిన పలు లోపాలను ఎత్తి చూపినట్లు తెలుస్తోంది. అనవసరమైన రద్దీ విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, సోషల్ మీడియాలో వచ్చిన ప్రచారాలు, ఉచిత పాస్‌ల గురించిన ప్రకటనలు భారీ జన సమూహాన్ని ఆక ర్షించాయని నివేదిక పేర్కొంది. ఇది తొక్కి సలాట కు ప్రధాన కారణాలలో ఒకటిగా మానట్లు వెల్లడిం చింది. అంతేకాకుండా నిర్వాహకులు డిజిటల్ ప్రత్యామ్నాయాలు లేకుండా ఫిజికల్ టిక్కెట్ల ను జారీ చేయడాన్ని కూడా నివేదిక తీవ్రంగా విమర్శించింది. దీనివల్ల అనవసరమైన రద్దీ ఏర్పడిందని, భద్రతా చర్యలు పూర్తిగా విఫలం అయ్యాయని స్పష్టం చేసింది. ఇవి మాత్రమే కాకుండా జన నియంత్రణకు సంబంధించిన పద్ధతుల్లో తీవ్రమైన లోపాలు ఉన్నాయని కమిటీ స్పష్టం చేసింది. పోలీసులకు, నిర్వాహకులకు మధ్య సమన్వయం లేకపోవడం కూడా ఈ దుర్ఘటనకు దారితీసిందని నివేదిక హైలైట్ చేసింది. అవసరమైన బారికేడింగ్ లేకపోవడం, జన సమూహం కదలికలకు స్పష్టమైన మార్గదర్శకాలు లేకపోవడం వంటి లోపాలను కూడా కమిటీ తన నివేదికలో గుర్తించింది.పునరావృతం కాకుండా ఈ నివేదికను అందుకున్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య.. దానిని జూలై 17న జరగనున్న మంత్రివర్గ సమావేశంలో పరిశీలనకు ఉంచుతామని తెలిపారు. మంత్రివర్గం చర్చించిన అనంతరం ఈ ఘటనపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విష్య త్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా నిరోధించడానికి, పెద్ద ఎత్తున ప్రజలు గుమి గూడే కార్యక్రమాలను నిర్వహించడానికి ఒక ప్రామాణిక కార్యాచరణ విధానాన్ని రూపొందిం చాలని నివేదిక ప్రభుత్వాన్ని కోరింది. ఈ న్యాయ నివే దిక, తొక్కిసలాట వంటి దుర్ఘటనలకు తొక్కి సలాట వంటి కవలం వ్య వస్థా పరమైన లోపాలు మాత్రమే కాకుండా, నిర్వాహకులు, భద్రతా బలగాల మధ్య సమన్వయం లోపించడమే ప్రధాన కారణమని స్పష్టం చేస్తోంది.



## నర్సింగ్, జీఎన్ఎం చదివిన ఎస్సీ యువతకు గుడ్ న్యూస్ తెలిపిన మంత్రి డోలా

4444 150 మందికి జర్మన్ భాష శిక్షణ ఇవ్వనున్నట్టు మంత్రి పేర్కొన్నారు. శిక్షణ పూ ర్తైన తర్వాత వీరికి జర్మనీలో నర్సింగ్ రంగంలో ఉద్యోగాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఈ విధంగా నైపుణ్య అభివృద్ధి, భాష పరిజ్ఞానం కలగజేసి ఎస్సీ యువతకు అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఎస్సీ యువతకు భవిష్యత్ భరోసా ఎస్సీ యువత ఉపాధి కోసం ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామని మంత్రి డోలా అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎస్సీ వర్గాన్ని ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా బలోపేతం చేయడం ముఖ్య లక్ష్యమని తెలిపారు. విద్యావంతులైన ఎస్సీ యువతకు నిరుద్యోగం అనే మాట లేకుండా చూడడం ప్రభుత్వ ధ్యేయమని మంత్రి స్పష్టం చేశారు. >>



# టెన్నిస్ క్రీడాకారిణి రాధికా హత్యపై కోస్టార్ ఏమన్నారంటే?

**థాయ్‌ల్యాండ్ రాజకీయాల్లో** అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఆ దేశ ప్రధాని పెటంగటార్న్ షినవత్రా పై వేటు పడిన విషయం తెలిసిందే. దీంతో ఆమె స్థానంలో మరో నేత తాత్కాలిక ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అయితే కేవలం ఒక్కరోజు మాత్రమే ఆయన ప్రధానిగా బాధ్యతలు నిర్వర్తించనున్నారు. డిప్యూటీ పీఎం సురియా జున్‌గ్రున్‌గ్రుంగిట్ బుధవారం ఒక్క రోజుకు తాత్కాలిక ప్రధానిగా వ్యవహరిం చనున్నారు. బుధవారం ఉదయం బ్యాంకాక్‌లోని ప్రధాని కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. థాయిల్యాండ్ ప్రధాని పెటంగటార్న్ షినవత్రా పై వేటు వేశారు. ఆ దేశ రాజ్యాంగ కోర్టు ఇవాళ ఆ సస్పెన్షన్ విధించింది. పొరుగు దేశం కంబోడియాతో జరిగిన ఫోన్ సంభాషణ కేసులో విచారణ చేపట్టిన కోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. ప్రధానమంత్రి పదవి నుంచి తప్పిస్తూ రాజ్యాంగ కోర్టు 72 తేడాతో తీర్పును వెలువరించింది. కంబోడియాతో బోర్డర్ చర్చలు నిర్వహిస్తున్న వేళ థాయిల్యాండ్ ప్రధాని షినవత్రా తన విలువలు మరిచినట్లు కన్జర్వేటివ్ సేనేటర్లు ఆరోపించారు. రాజ్యాంగ తీర్పును సవాల్ చేస్తూ మరో 15 రోజుల్లోగా ప్రధాని షినవత్రా తన వాదనలను వినిపించుకోవాల్సి ఉంటుంది. లేదంటే ఆమె కేసును డిస్మిస్ చేస్తారు. ఒకవేళ పెటంగటార్న్ షినవత్రాను డిస్మిస్ చేస్తే, ప్రధాని బాధ్యతల నుంచి సస్పెండ్ అయిన రెండో వ్యక్తిగా ఆమె నిలుస్తారు.దీంతో రాజకీయ అనిశ్చితి, పార్లమెంటులో కోలిషన్ స్థాయిలో విభజనలు, స్టాక్ మార్కెట్‌లో మందం వంటి ప్రభావాలు ఉన్నాయి.థాయిలాండ్ ప్రధానమంత్రి సేతా తావిసిన్ ఒక రోజు విదేశీ పర్యటనకు వెళ్లిన కారణంగా, ఉప ప్రధాని సురియా జున్‌గ్రున్‌గ్రుంగిట్ తాత్కాలికంగా ప్రధానమంత్రి బాధ్యతలు చేపట్టారు. ప్రధాని సేతా జులై 1వ తేదీన విదేశీ పర్యటనలో ఉన్న సమయంలో, సురియాను తాత్కాలిక ప్రధానిగా నియమించారు. ఈ చర్య థాయిలాండ్ రాజ్యాంగ ప్రకారం సాధారణ పరిపాటి ప్రకారమే జరిగింది. గ్రుంగిట్ ఇప్పటికే థాయ్ కేబినెట్‌లో కీలక పాత్ర పోషిస్తున్న ప్రముఖ నాయకుడు. ఆయనకు భారీ పరిశ్రమలు మరియు శక్తి రంగాల్లో అనుభవం ఉంది.

